# 2

# క్రీస్తు ప్రవక్తలకు మరియు దేవదూతలకు ఉన్నతమైనవాడు (భాగము 2)

## (2:1-18)

### క్రీస్తు, మానవుల రక్షకుడు, దేవదూతలకు ఉన్నతమైనవాడు (2:1-18)

#### నిర్లక్ష్యము తగదను హెచ్చరిక (2:1-4)

**[1]కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టు కొనిపోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను. [2]ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా [3-4]ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహత్కార్యములచేతను, నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములనుఅనుగ్రహించుటచేతను, వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినివారిచేత మనకు దృఢపరచబడెను.**

ఇహలోక ప్రవాహంలో కొట్టుకొనిపోవుట నుంచి దేవుని వాక్యమును ధిక్కరించుట ద్వారా చేయుబడు పాపములకు వ్యతిరేకంగా హెచ్చరిస్తూ హెబ్రీ పత్రికలో వ్రాయబడిన ఐదు మందలింపులలో ఈ విభాగము మొదటిది (12:14-29). గ్రంథకర్త ఒక "హెచ్చరిక మాట" (13:22) ఇవ్వడం మొదలుపెట్టి, తన తాత్పర్యంపైనే నిలబడ్డాడు.

**వచనము 1.** 1-4 వచనాలు తరచుగా స్పష్టత కోసం వాక్యం నడుమ ప్రత్యేకంగా చేర్చబడిన ఉపవాక్యంగా దృష్టించబడినవి; కాని, **కావున** అనే మాట చేత సూచింపబడినట్టుగా, అది నిజముగా మొదటి అధ్యాయంలో నివేదింపబడిన హేతువుకు ఎక్కువగా ఒక ముగింపుగా ఉన్నది. సవివరమైన తన చర్చోపచర్చ గూర్చి యింకా ఎంతో చెప్పవలసి యున్నప్పటికిని, రచయిత ప్రస్తుతానికి దానిని దేవదూతల ద్వారా యియ్యబడిన నిబంధన క్రీస్తు చేత యియ్యబడిన నిబంధనకు సాటిరాదనే తన ధ్రువీకరణతో ముగించాడు (వ 2). క్రొత్త నిబంధన సమకూర్చు రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల తప్పించుకోడానికి తావు లేదు (వ 3).

5వ వచనంతో ఆరంభమై, ఈ నిర్దిష్ట సిద్ధాంత సంగ్రహ రచన, మానవాళి యొక్క అణకువతో కూడిన స్థితి మరియు క్రీస్తు మానవుని స్థానమును ధరించి, మనలో ఒకడైన విషయం దిశగా మళ్లుచున్నది. ధర్మశాస్త్రము నిచ్చినవాని ద్వారా మనము దేవదూతలకు అనగా పాత నిబంధన విషయంలో మధ్యవర్తులై యుండినవారికి యివ్వబడిన వాటి కంటె అతి గొప్ప ఆశీర్వాదములను పొందాము గనుక, మన నుంచి ఎక్కువగా కోరబడుచున్నదని

గ్రంథకర్త మందలిస్తున్నాడు. సూత్రం మాత్రం అదే, అనగా యేసు బోధించినదే; అనగా, ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో, వానియొద్ద ఎక్కువగా కోరబడును (లూకా 12:47, 48; మత్తయి 11:20–24). మనము క్రీస్తునందు అతి గొప్ప ప్రత్యక్షతలు మరియు దీవెనలు కలిగియున్నాము; కాబట్టి, ఆయనకు లోబడుచూ ఆయన యెడల విశ్వసనీయమైనవారమై నిలిచియుండాల్సిందని కోరబడుచున్న మన భాధ్యత కూడా ఎక్కువే అయియున్నది.

వేందాంత శాస్త్రము నుంచి నేర్చుకొనిన విషయాలను ఎల్లప్పుడు జీవితంలో అన్వయించుకొనవలెను, గనుక ఈ విషయాలను తన పత్రికలో చేర్చడానికి హెబ్రీ పత్రిక రచయిత తగు జాగ్రత్త వహించాడు. తన పత్రికయందంతటను ఎడతెరిపి లేకుండా వేదాంత శాస్త్రము జీవితంలో అన్వయింపబడవలసిందను విషయాలనే చర్చించాడు. క్రీస్తు గొప్పతనమును గూర్చిన వాస్తవము యొక్క ప్రాధాన్యతను జీవితానికి అన్వయించుకొనకుండానే దానిని అంగీకరించడమంటే, ఈ గొప్ప సత్యాన్ని అది పాఠకునికి దాదాపుగా నిరుపయోగమైనదానిగా చేస్తుంది. పాపిష్ఠి మానవాళిని విమోచింపవలెనని తన అద్వితీయ కుమారుని ఈ లోకానికి పంపడం ద్వారా బయలుపరచబడిన దేవుని అనంతమైన కృప దృష్ట్యా, సువార్తను ప్రకటించాల్సిన విషయంలో అత్యంత జాగ్రత్త వహించడానికి మనము నైతికముగా బద్ధులమై యున్నాము.

**మరి విశేష జాగ్రత్త** [*perissōs*] అనగా "కేంద్రీకరించడానికి సాధ్యమైనంత సావధానమును" కలిగియుండవలెనను మాటలను రచయిత ప్రయోగిస్తున్నాడు. ఫిలిప్స్ బైబిల్ అనువాదంలో, "కాబట్టి, అతి గొప్ప సావధానమును వహించడానికి మనము కట్టుబడి యున్నాము" అని వ్రాయబడి యున్నది.

మనము "మరి విశేషమైన జాగ్రత్తగలవారమై" యుండాల్సి ఉన్నది గనుక, తగు జాగ్రత్తపరులము కానట్లయితే, నశించిపోదుమను ఈ సమాచారమైనా మనకు అందజేయబడింది. ఈ హెచ్చరిక విషయంలో విశేషమైన జాగ్రత్త వహించనివారు నిత్యత్వము గూర్చి కూడా అజాగ్రత్తపరులే!

**మనము వినిన సంగతుల పట్ల** విశేషమైన జాగ్రత్త వహింపబడవలసి యున్నది. ఇంతకూ, మనము వినిన విషయమేమిటి? సువార్తమానములో (సువార్తలో) చేర్చబడినదంతా, అని ఇచ్చట అర్థంచేసికొనబడుతుంది. సువార్తలో నాలుగు విషయాలున్నాయని నిర్వచించవచ్చు. మొదటిది, అందులో మనము నమ్ముచున్న *వాస్తవాలున్నాయి,* ఏలయనగా సువర్తమానము యొక్క సారము ఇదే (1 కొరింథీయులకు 15:1–4). రెండవది, అందులో మనకు నిరీక్షణ గల *వాగ్దానములు,* అనగా పరలోకము, నిత్యజీవము, పునఃరుత్థానమందు దేహము విమోచింపబడుట, మరియు ఈ జీవితం కొరకైన దేవుని అనుగ్రహమును గూర్చిన నిరీక్షణతో సహా ఉన్నాయి (రోమీయులకు 8:24; తీతు 1:2). మూడవది, మనము లోబడవలసిన *ఆజ్ఞలున్నాయి* గనుక మనము వాటికి లోబడవలసినదే (మత్తయి 28:19, 20; మార్కు 16:15, 16; 2 తిమోతి 2:2). నాలుగవది, లోబడని వారికి శిక్ష విధింపబడునను ధ్వనింపు కూడా కలదు, గనుక మనము ఎందుకు భయపడాలో ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది (2 థెస్సలోనికయులకు 1:7,9; మత్తయి 25:31, 46; హెబ్రీయులకు 10:26–29 మరియు 12:28, 29తో పోల్చి చూడుము).

మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొనిపోకుండునట్లు మనము

వినిన సువార్త యెడల **మనము మరి విశేషమైన జాగ్రత్త వహించాల్సి వున్నది.** ఈ పదజాలము నానా విధాలుగా అనువదింపబడింది: "ఏ సమయంలోనైనా మనము వాటి నుంచి జారిపోకుండునట్లు" (KJV); "కొట్టుకొనిపోకుండునట్లు" (NKJV); మరియు "దూరముగా కొట్టుకొనిపోకుండునట్లు" (NIV). ఈ వాంగ్మూలము యొక్క కచ్చితమైన అర్థం వివాదగ్రస్తమయ్యింది. మనము సువార్తలో నుంచి కొట్టుకొనిపోతామా, లేక సువార్త మన నుంచి కొట్టుకొనిపోతుందా? పాఠకులతో పాటు రచయిత తననుతాను సహితం కలుపుకుంటూ, "తస్మాత్ జాగ్రత్త!" అంటున్నాడు.

"కొట్టుకొనిపోవుట" అని అర్థమిచ్చునట్లు అనువదింపబడిన గ్రీకు పదమునకు "ప్రవాహంతో కొట్టుకొనిపోవడం" అనేది అక్షరార్థమై యున్నది, మరియు ఈ పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది. (ఇదే విధమైన హెబ్రీ పదం సామెతలు 3:21లో ప్రయోగింపబడింది.) ఇది *pararеō* అనే పదము యొక్క, అనిర్దిష్ట కాలమును సూచించునది, నిష్క్రియతోకూడినది, సంభావనార్థకమైన పదమై యున్నది. దీనిని వివరించడానికి ఎన్నో ఉదాహరణములు చెప్పబడినవి: లంగరు చేయబడిన ఓడ లంగరును తెంచుకొని కొట్టుకొనిపోయి నాశనమగుట; విలువైన ఉంగరం అజాగ్రత్తపరుడైన ఈతగాని చేతి వేలి నుంచి జారి నీళ్లలో పడిపోవుట; లేదా దీర్ఘమైన దూరం పరుగెత్తాల్సిన పందెంలో పరుగెత్తుచున్నవాడు మధ్యలో తప్పుడు దిశగా మళ్లుట మొ॥. 2002, మే మాసంలో, సరుకులు రవాణాచేసే ఒక పడవ కట్టుకొనిపోయి, ఓక్లహోమ వంతెనను ఢీకొట్టినప్పుడు, ఈ విధంగా జారిపోవుట లేదా కొట్టుకొనిపోవుట అనగానేమిటో విదితంగా ఉదహరింపబడింది. వంతెనలో కొంత భాగం నదిలోనికి కూలిపోయింది, అనేక మోటారు వాహనాలు నీళ్లలో పడిపోయాయి, ప్రయాణీకులు నీళ్లలో మునిగిపోయారు.

కాబట్టి, దీనంతటిలోని తలంపు ఏమనగా, మనము మన జీవితములను మనకు బోధింపబడిన లేదా మనము నేర్చుకొనిన సత్యములకే అత్యాసక్తితో లంగరు వేయబడినట్లుగా గట్టిగా హత్తుకొనియుండి, మన జీవిత నావ ఆశ్రయించిన ఆశ్రయము నుంచి కొట్టుకొనిపోయి నాశనముగునట్లు ఎన్నడను అనుమతించకూడదు, "ఇచ్చట, క్రియకు సంబంధించినది. ఉపమానముగా చెప్పబడిన శక్తి ఏదైనను, వారి ఒప్పుకోలును విడిచిపెట్టు శోధనకు వారు లొంగిపోయినట్లయితే వారి దురవస్థ బొత్తిగా నిరీక్షణలేనిదవుతుందని, మన రచయిత క్రైస్తవ పాఠకులను, అనగా సువార్తమానమును విని దానిని అంగీకరించినవారిని హెచ్చరిస్తున్నాడని" ఎఫ్. ఎఫ్. బ్రూస్ చెప్పుచున్నాడు.[1]

**వచనము 2. దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము** అనే పదబంధము అసలు విషయాన్ని వదిలిపెట్టి ప్రక్క దారి పట్టని ఒక విభాగమును మొదలుపెట్టుచున్నది, కాని పరాకాష్టగాను మరియు ఇంతకు మునుపటి విషయానికి అవసరమైయున్న ముగింపుగాను ప్రయోజనపడుచున్నది. ఈ మందలింపు పత్రిక సారమునకు సంబంధించినదై యున్నది, ఇది పాఠకులు తమ విశ్వాసము నుంచి తొలగిపోకుండునట్లు వారిని నిరోధిస్తుంది.

ధర్మశాస్త్రము ఇయ్యబడుటలో దేవదూతలు తోడ్పడ్డారనే విషయం రచయిత కాలంలో సర్వసాధారణంగా సమ్మతింపబడింది. ఈ అభిప్రాయం ప్రేరేపింపబడిన వ్యాఖ్యానము చేత ఆమోదింపబడింది (అపొస్తలుల కార్యములు 7:38, 53; గలతీయులకు 3:19). ధర్మశాస్త్రం ఇయ్యబడుటలో దేవదూతలు తోడ్పడ్డారని అర్థం చేసికొనబడకపోయినట్లయితే, దేవదూతల

కంటె యేసు గొప్పవాడని రచయిత తర్కిస్తున్న వాదనను పాఠకులు లేదా శ్రోతలు, అవసరమైన దాని కంటె అధికమయిన విషయంగా పరిగణించెడివారే.

"దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము" **స్థిరపరచబడింది** (*bebaios*) అని చెప్పబడుతుంది, అనగా, "సుస్థిరమైనది" (NKJV), "క్రమబద్ధమైనది" (RSV), లేదా "అనివార్యమైనది" (NIV). ధర్మశాస్త్రమును గూర్చినదంతా అక్షరాలా పాటింపబడవలసినదై యుండిందను అంతర్భావమును ఈ వర్ణణ తెలియజేయుచున్నది; అవిధేయత వలన నిర్దిష్టమైన శిక్షలు విధింపబడినవి. ధర్మశాస్త్రము క్రమబద్ధమైనదని అవిధేయులకు విధింపబడిన శిక్షల ద్వారా రుజువుచేయబడింది. పాత నిబంధనలోని చరిత్ర అధిక శాతం ఈ వాస్తవమును వర్ణిస్తున్నది. దుష్టులై యుండిన రాజులు నీతిమంతులై యుండిన రాజుల కంటే అనివార్యంగా దాదాపు చాలా తక్కువ కాలం తమ పరిపాలనను కొనసాగించారనేది చర్చింపబడుచున్న విషయానికి సంబంధించిన వాస్తవమై యున్నది.

దురభిమానముతో కూడిన పాపములకు, లేదా "ధిక్కారముతో" చేయబడిన పాపములకు విధింపబడిన శిక్షల గూర్చి సంఖ్యాకాండము 15:30, 31 చెప్పుచున్నది. ఇటువంటి పాపము బహుశా "బుద్ధిపూర్వకముగా చేసిన పాపమునకు" సమానమైనది కావచ్చు (హెబ్రీయులకు 10:26). ఒకడు దేవునికి విరోధముగా పాపము చేయుచున్నాడని పూర్తిగా తెలిసికూడా తిరుగుబాటుతనముతో చేయబడిన పాపము, అరుదుగా క్షమింపబడింది లేదా క్షమాపణకు అవకాశమే లేనిదయ్యింది. ప్రతి ఆజ్ఞతో పాటు, దేవుడు అవిధేయతకు శిక్షను జోడించాడు. దేవునిచ్చిన పరిశుద్ధమైన ఆజ్ఞలను సంపూర్ణంగా పాటించుటకు గల ప్రాముఖ్యత బహుగా నొక్కివక్కాణింపబడిందను వాస్తవం చేత, ద్వితీయోపదేశకాండమును చదువువారు ఏ ఒక్కరైనను ప్రభావితులు కాకుండా ఉండలేరు (ద్వితీయోపదేశకాండము 4:2; 28:1, 9, 14–46 చూడుము).

విధేయులైనవారికి అనుగ్రహింపబడు ఆశీర్వాదములు మరియు అవిధేయులైనవారికి వర్తించు శాపముల గూర్చి అది చెప్పినప్పుడు, పాత నిబంధన ఒడంబడిక యొక్క ప్రాథమిక విషయం సుస్పష్టంగా తెలియజెప్పబడింది (ద్వితీయోపదేశకాండము 28:15–46). ధర్మశాస్త్రము సౌమ్యమును కాదు, కాని న్యాయమును ప్రోత్సహించింది. ఉదా။ "కంటికి కన్ను" అని నిర్దిష్టంగా చెప్పబడింది, "ఒక కంటిరి రెండు కళ్లు" అని సమకాలీన నాగరికతలు కోరుచున్న విషయం ఇందుకు తారతమ్యంగా ఉన్నది (లేవీయకాండము 24:19, 20 చూడుము).[2]

2వ వచనంలో రెండు రకములైన పాపములు నిర్దిష్టంగా పేర్కొనబడి యున్నవి. **అతిక్రమము**, లేక "... ను మించి వేళ్లుట/... నకు ఆవల వెళ్లుట," అనేది దేవుని ధర్మశాస్త్రం నిర్దిష్టంగా నిషేధించిన చర్యను ఒకడు లెక్కచేయనప్పుడు జరుగుతుంది. ఉదాహరణ "నరహత్య చేయవద్దు" అని ధర్మశాస్త్రం సెలవిస్తుంది (నిర్గమకాండము 20:13); ఒకడు ఈ నియమమును ఉల్లంఘించినట్లయితే, వాడు అతిక్రమకారుడని పిలువబడ్డాడు.

**అవిధేయత** అనే పదము అక్షరాలా, "వినకుండుట," లేక అజాగ్రత్తతో నిర్లక్ష్యంతో ఆలకించుట అనే అర్థమిస్తుంది. అనగా అది ఆజ్ఞాపింపబడిన నిర్దిష్టమైన పనిని చేయకపోవడమవుతుంది. ఈ విధంగా ఒకడు "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా" ఆచరించుటకు జ్ఞాపకం ఉంచుకొనకపోయినట్లయితే (నిర్గమకాండము 20:8), వాడు "అవిధేయుడయ్యాడని" పరిగణింపబడింది.

ఈ సందర్భంలో, మనము చేయవలసినవి చేయకపోవుట వలన మరియు చేయరానివి చేయుట వలన కలుగు పాపములను మనము ప్రస్తావించుకొనవచ్చు. పేర్కొనబడిన ఈ మాటలు బైబిల్‌లో ఇదే విధంగా పేర్కొనబడకపోయినప్పటికిని, బైబిల్‌లో సంబంధిత ఆలోచన ఉన్నది. పై రెండు విధములైన పాపములు క్షమింపబడవలెనని ప్రార్థించుట సరైనదియు, సముచితమునై యున్నది. నశించినవారిలో అనేకులు బాహాటమైన ఉల్లంఘననుబట్టి దండింపబడరు, కాని మేలు చేయుటకు వారికి లభించిన తరుణములను సద్వినియోగము చేసికొనడంలో వారు విఫలులైన విషయాల్లో శిక్షింపబడుదురు – ఏలయనగా అది కూడ పాపమే (యాకోబు 4:17).

**న్యాయమైన ప్రతిఫలము పొందియుండుట [పొందియుండగా]** అనేది పాత నిబంధనలో చాలినంత సవిస్తరంగా ఉదహరించి చెప్పబడిన ఒక సూత్రమై యున్నది. అబద్ధ సాక్ష్యము పలికినవాడు వాడికిచ్చిన అబద్ధ సాక్ష్యమునుబట్టి నేరస్థుడని రుజువుచేయబడిన దోషికి విధింపబడిన అదే శిక్ష విధింపబడవలసినవాడై యుండెను (ద్వితీయోపదేశకాండము 19:16–20). ఈ విధమైన శిక్ష నిశ్చయంగా "న్యాయమైనదే." పేరాశ కలిగియుండిన ఆకాను వాని అవిధేయతనుబట్టి రాళ్లతో కొట్టబడ్డాడు (యెహోషువ 7:24, 25). వేశ్య, రాళ్లతో కొట్టబడవలసినదై యుండింది (ద్వితీయోపదేశకాండము 22:21). క్రొత్త నిబంధన ప్రకారమైన శిక్ష తక్కువయ్యిందేమీ కాదని మనము తెలుసుకోడానికి, మనము అననీయ సప్పీర గూర్చి చెప్పుకొనవచ్చు (అపొస్తలుల కార్యములు 5:1–11). పేరాశనుబట్టి మరణ శిక్ష విధింపబడిన ఒకనికి ఉదాహరణమైయున్న ఒకనిని మనము పాత నిబంధనలో చూస్తున్నాము (యెహోషువ 7). అదే హేతువు మూలమున చచ్చిపోయిన వారికి ఉదాహరణంగా ఉన్నవారిని క్రొత్త నిబంధనలో చూస్తున్నాము (అపొస్తలుల కార్యములు 5).

మన దేవుడు న్యాయవంతుడైన దేవుడై యున్నాడు గనుక ఆయన "ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును" (2 తిమోతి 4:14; ప్రకటన 20:13 చూడుము). ఆయన నిజముగా "పక్షపాతి కాడు" (అపొస్తలుల కార్యములు 10:34). మోషే నియమించిన ధర్మశాస్త్రము క్రీస్తు నియమమునకు తక్కువైనదై యున్నది, అట్లయినను ధర్మశాస్త్రమునకు అవిధేయుడైనవాడు ఖండితంగాను నిశ్చయంగాను శిక్షింపబడినాడు. క్రొత్త నిబంధన ప్రకారం విధింపబడు శిక్ష పాత నిబంధన ప్రకారం విధింపబడిన శిక్ష కంటె తక్కువయ్యిందేమీ కాదని ఈ పోలిక స్పష్టం చేస్తుంది. హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన కాలంలో యూదు మత బోధకులలో ఇదొక సర్వసామాన్యమైన హేతువాదమై యుండింది; ఇది ల్యాటిన్ భాషలో *a minoriad maius* అని పిలుపవబడుచున్నది.[3] హెబ్రీ భాషలో ఇది *qal wachomer* అని పిలుపవబడుచున్నది (అనగా "తేలికపాటిది మరియు భారమైనది" అని అర్థం). ఇటువంటి హేతువాదం, "తక్కువైన దాని నుంచి ఎక్కువైన దాని దిశగా వెళ్లునది," ఇది "ఇంకా ఎంత ఎక్కువనో" అనే సూత్రమని కూడ పిలపువబడవచ్చు. క్రీ.శ. మొదటి శతాబ్దంలో, యూదు మత బోధకుడు రబ్బీ హిల్లేల్ ఈ హేతువాదమును ధర్మశాస్త్రమునకు అర్థవివరణ చెప్పుటకు ప్రయోజనపడు తన ఏడు నియమముల జాబితాలో ఒక దానిగా చేర్చాడు.[4]

క్రొత్త నిబంధన ప్రకారం వాని పాపములకు తక్కువ శిక్ష విధింపబడుతుందని అనుకునేవాడు పొరపాటు పడుచున్నాడు. దేవుడు, తన అపారమైన కృప వలన, పాపములను పట్టించుకొనకుండా శిక్ష విధింపబడని నమ్మడం, తప్పు. ఆయన కృప అపరిమితమైనదే,

నిజమే, అది మనము వర్ణింప గలిగినంత కంటే ఎంతో ఎక్కువై యున్నది, అలాగని, దేవుని కనికరము చొప్పున శిక్ష విధింపబడదు గనుక ఒకడు పాపము చేయవచ్చు లేదా మారుమనస్సు నొందని అతిక్రమములు పట్టించుకొనబడవని మనము అనుకొనకూడదు. ఎంతైనా, విధేయత యింకా ఎంతో అవసరమై యున్నది. కాబట్టి మనము సంపూర్ణంగా మారుమనస్సు నొందినా, నొందకున్నా, కనికరముగల మన దేవుడు మన పాపములను మరియు పొరపాట్లను అలక్ష్యము చేయునని చెప్పెడి కచ్చితంకాని ఆలోచనకు హెబ్రీ పత్రిక ఒక గొప్ప నిరోధకమై యున్నది. దేవుని వాక్యమునకు విధేయతతో లోబడుట ఎంత ప్రాముఖ్యమైనదై యున్నదో హెబ్రీ పత్రికలో అనేక పర్యాయయాలు ఉద్ఘాటింపబడింది (10:26-29; 12:25 చూడుము).

దేవుడు మన మూర్ఖపు పొరపాట్లను క్షమిస్తాడు గనుక అంతఃకలహాలకు సంబంధించిన తప్పును ఆయన పట్టించుకొనడని మనకు ఎక్కడా చెప్పబడలేదు. మనకందరికిని పశ్చాత్తాపడెడు హృదయాలు అవసరమై యున్నవి. మన ఆత్మలు యేసు రక్తం చేత ఎడతెరిపిలేకుండా కడుగబడుచునే యుండాలనే (1 యోహాను 1:7-10), మనము దేవుని చిత్తమును అర్థంచేసికుంటూ, తదనుగుణంగా విధేయులమగుటకు ఆసక్తిగలవారమై యుండాలి. "యేసు యొక్క ఆశ్చర్యకరమైన కృప" మన పాపమును తక్కువ ఏహ్యమైనదానిగా చేసి, మనలను దండనకు అనర్హులముగా చేస్తుందని మనము అనుకున్నట్లయితే, మనము ఆయన కృపను "చవకబారు కృప"గా చేసినవారమవుతాము మరియు మనలను మనము స్వాతిశయపూర్వక పాపులముగా చేసికొంటాము. "దండులోని" పాపం సంఘం ద్వారా నిర్వహింపబడాల్సిన దేవుని పనులకు అతి గొప్ప ప్రతిబంధకమవుతుంది.

**వచనములు 3-4. ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము**? ఈ ప్రశ్న మరొక ప్రశ్నను లేవదీయుచున్నది: మనము దేని నుంచి తప్పించుకుంటాము? నిత్య మరణమనేది దీనికి సరైన అర్థవివరణయై యుంటుంది; మరో విధంగా చెప్పుకొనడం, ఈ వాక్యభాగం యొక్క బలాన్ని బలహీనపర్చడమవుతుంది. "మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు జాగ్రత్తపడుడని" పేతురు మందలించాడు (2 పేతురు 1:10). పరిశుద్ధుడైనవాడు క్రీస్తు వానికిచ్చిన పిలుపు పూర్తిగా అదివరకే నిశ్చయమైనదై యున్నట్లయితే, వాడు దానిని మరలా నిశ్చయం చేసికొనాల్సిన అవసరమేమున్నది? ఈ విషయాన్ని Edgar J. Goodspeed ఇలా చెప్పుచున్నాడు: "మనము వినిన సందేశం విషయంపై మనకు గల పట్టును ఎప్పుడైనా కోల్పోతామేమో గనుకనే మనము దాని గూర్చి మరి విశేషమైన జాగ్రత్త వహించాల్సి ఉన్నది."

లేవదీయబడిన ప్రశ్న అలంకారయుక్తమైనదై యున్నది, ఏలయనగా సంబంధిత సమాధానం, సందర్భంలో విదితమవుతుంది మరియు మరొక చోట స్పష్టంగా చెప్పబడింది, *తప్పించుకోడానికి లేదు!* సువార్తకు అవిధేయులైనవారి గతి ఏమవుతుందో, 2 థెస్సలొనీకయులకు 1:8-10 మనకు తెలియజెప్పుచున్నవి. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, ఆయన "దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయును, తన పరిశుద్ధుల యందు మహిమపరచబడుటకును విశ్వసించినవారి యందు ప్రశంసింపబడుటకును ప్రభువు వచ్చినప్పుడు, అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారదోలబడి, నిత్యనాశనమను

దండను పొందుదురు.”

తప్పించుకోడానికి తావెందుకుండదు? ఎందుకనగా పాపియైనవాడు అది అతిగా ఆలస్యమేయ్యేంత వరకు లేదా వాడు మారుమనస్సు పొందలేనంతగా వాని హృదయం కాఠిన్యమగునంత వరకు అవిధేయుడుగానే ఉంటాడు. ఈ రెండు పరిస్థితుల వలన పాపికి అందుబటులో నుండు నిరీక్షణ లోపింపజేయబడవచ్చు. నిజముగా, ప్రభువు తలుపు వేసి, ప్రవేశించడానికి అనుమతించ వలసిందిగా బ్రతిమలాడుతూ, వెలుపట నిలువబడి యుండు కొందరికి ప్రవేశాన్ని నిరాకరించు సందర్భంలో సత్యమున్నది (లూకా 13:24–28).

పాత నిబంధన ప్రకారం, అనగా అల్పమైన నియమావళి ప్రకారం, స్వాతిశయముతో కూడిన పాపమునకు విధింపబడు శిక్ష నుంచి తప్పించుకోడానికి మార్గమే లేనట్లయితే, క్రొత్త నిబంధనకు అవిధేయులగుట ద్వారా పాపము చేయువారు తప్పించుకోడానికి ఏ మార్గమైనా ఎలా ఉంటుంది? క్రీస్తు ద్వారా తప్ప, రక్షణకు మరొక మార్గం లేనేలేదు; మనము ఆయనను తృణీకరించినట్లయితే, మనము విమోచింపబడుదుమను నిరీక్షణ మనకుండదు (10:26; యోహాను 14:6 చూడుము).

మానవులు క్రీస్తును నిర్మాణాత్మకంగా నిరాకరించకుండానే లేదా హేయముగా నిరసించకుండానే వారు నశింపవచ్చు. క్రీస్తు బోధలను మనము “నిర్లక్ష్యము” చేసినట్లయితే, మన విషయంలో దండనయే తుది తీర్పవుతుంది. “నిర్లక్ష్యము” (*ameleō*) అనే మాటకు “ఏదైన ఒక విషయం గూర్చి అజాగ్రత్తగా ఉండుట” అనేది సామాన్యార్థమై యున్నది. మనము దాని గూర్చి అజాగ్రత్తపరులమై యున్నప్పుడు లౌకికమైన ఏ అసక్తియైనను వర్ధిల్లనేరదు. ఆత్మసంబంధమైన మన సంక్షేమం మాత్రం ఏ మాత్రమైనా భిన్నంగా ఉంటుందని మనమెందుకు అశపడాలి? ఒకడు నరహంతకుడై, వ్యభిచారియై, లేదా త్రాగుబోతై యుండుటకు దూరంగా ఉన్నప్పుడు, వాడు సమర్థింపబడుటకు వానికి ఏ ఆధారమూ లేదు. ఇటువంటి విషయం, “నేనొక దొంగను కాదు కాబట్టి, నా వ్యాపారం వర్ధిల్లుతుంది గనుక నేను కొద్ది రోజుల్లోనే సిరిమంతుడనవుతాను అన్నట్లు” నిర్హేతుకమైనదై యుంటుంది. మన నుంచి ఎంతో ఎక్కువగా కోరబడుతుంది, ఏలయనగా మనకు పాత నిబంధన ప్రకారం జీవించినవారు కలలు కనే దాని కంటె గొప్పదైన రక్షణ మరియు నిత్య విశ్రాంతి కలదను అభయమియ్యబడింది.

ఇరుకు మార్గములో ప్రవేశింపగోరువాని చేత పట్టుదలతో కూడిన శ్రద్ధ వర్తింపజేయబడాల్సి వున్నది (లూకా 13:23, 24). మన “గొప్ప రక్షణ” లోకమంతటిని కలిగియున్న దాని కంటె ఎక్కువ యోగ్యమైనదై యున్నది. ఇది గొప్పదై యున్నది ఏలయనగా ఇది మనలను మన పాపములు మరియు అపాయముల నుంచి రక్షిస్తుంది మరియు గొప్ప ప్రతిఫలములను సమకూర్చుతుంది. “దానికి న్యాయము చేకూర్చుటకు ఏ భాషయైనను చాలనంతగా అది ఎంతో ఆశ్చర్యకరమైనదై యున్నది.”[5] దేవుని రక్షణ ప్రణాలికను మనము నిర్లక్ష్యము చేసినట్లయితే నిత్య నరకం గూర్చిన అసలైన అపాయం ఎదురవుతుంది.

క్రైస్తవ్య సత్యము వారిలో నుంచి తొలగిపోకుండా తగు జాగ్రత్తపరులై యుండాలని తన పాఠకులను మందలించిన మీదట రచయిత మరలా దేవుని సందేశమును గూర్చిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాడు. 2:3, 4లో, రచయిత దీని విలువను నొక్కివక్కాణిస్తున్నాడు.

**అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై ...** ఈ సందేశం విశిష్ఠంగా క్రీస్తు

సందేశమై యున్నది. నిజముగా సత్యమును గూర్చిన సంపూర్ణ సందేశం మొదట్లో బాప్తిస్మమిచ్చు యోహాను చేత బోధింబడలేదు, కాని యేసు చేత బోధింపబడింది. సంఘము యోహానునుతో మొదలుపెట్టబడలేదు, మొదలుపెట్టబడలేకుండింది. యోహాను మరణించిన తరువాత రాజ్యము ఆరంభమయ్యింది, గనుక "అయినను పరలోకరాజ్యములో అల్పుడైనవాడు అతనికంటె [బాప్తిస్మమిచ్చు యోహానుకంటె] గొప్పవాడని" యేసు ఎందుకు చెప్పాడో ఇది వివరించుచున్నది (మత్తయి 11:11). ఆయన కాలములో ఉండిన యేసు శిష్యులు పెంతెకొస్తు తరువాత రాజ్యములో ఒక భాగమై యుందురు గనుర బాప్తిస్మమిచ్చు యోహాను కంటె గొప్పవారై యుందురని బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి యేసు పలికిన ఈ ఘోషణ తెలియజెప్పుచున్నది. యేసు శిష్యుడు బాప్తిస్మమిచ్చు యోహాను కంటె ఉత్తమమైన గుణముగలవాడై యుండెనని చెప్పడానికి కాదు, కాని రాజ్యములో ఉన్నవారికి అతని కంటె గొప్ప ఆశీర్వాదములున్నాయని మాత్రమే చెప్పడానికి ఇది ఉద్దేశింపబడింది. ఎవరైనా సరే బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క వ్యక్తిగతమైన గొప్పతనాన్ని మించినవారై యున్నారని మనము సాధికారంతో చెప్పుకొనకుండా మత్తయి 11:11లోని ప్రకటన మనలను నిషేధించుచున్నది.

సువార్త మొట్ట మొదట "ప్రభువు ద్వారా బోధింపబడిందనే విషయం," పాత ఒడంబడిక అయియుండిన రీతిగా, దేవదూతలు మాటలాడిన దాని కంటె ఎక్కువగా మనస్సుకు హత్తుకునేదై యున్నది. యూదామతవాదులు, "మా ధర్మశాస్త్రం మాకు దేవదూతల చేత ఇవ్వబడింది. అయితే ఈ సువార్త మానవుల చేత బోధింపబడిందని" చెప్పియుండవచ్చు. ఏది ఏమైనా, యేసే క్రొత్త నిబంధన మధ్యవర్తియై యున్నాడు.

రాజైన క్రీస్తు సమీపంగా ఉండినప్పుడు రాజ్యము సమీపంగా ఉండింది; ఆయన తన రాజ్యమును గూర్చిన సకల సూత్రములను నేర్పించాడు, తన గుణగణముల ద్వారా దాని స్వభావమును ప్రదర్శించాడు, మరియు తన సందేశాన్ని తన శిష్యుల కోసం విడిచిపెట్టాడు. వారు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడినవారై, వారు దానిని అన్వయించుకున్నారు, విస్తరింపజేసారు, మరియు రాజ్యము విడిచిపెట్టాడు. వారు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడినవారై, వారు దానిని అన్వయించుకున్నారు, విస్తరింపజేసారు, మరియు రాజ్యము రాగానే దానిని స్పష్టపర్చారు. కొలొస్సయి పట్టణంలోని పరిశుద్ధులు ఆనాటి రాజ్యములో ఉండిరని కొలొస్సయులకు 1:13 సూచించుచున్నది! ఇచ్చట మరియు 7:14లో యేసు "ప్రభువు"గా గుర్తింపబడి యున్నాడు, అనగా ఆయన తన రాజ్యమును పరిపాలించుచున్నవాడని అర్థం (తండ్రియైన దేవునితో కూడ, ఈ భావాన్ని ఎఫెస్సీయులకు 5:5 ధ్వనిస్తుంది).

ప్రభువు చేత బోధింపబడిన మీదట, సువార్త ... **వినినవారిచేత మనకు దృఢపరచబడెను**. సువార్తను దృఢపరచగల శక్తిని యేసు అపొస్తలులకు వాగ్దానం చేసాడు (మార్కు 16:17, 18), గనుక వారు దానిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్నారు (మార్కు 16:19, 20). ఇది "పరిశుద్ధాత్మ వరముల యొక్క" అద్భుతకరమైన శక్తుల ద్వారా సాధింపబడింది.[6] క్రీస్తు మరియు అపొస్తలులు ప్రకటించిన ఈ క్రొత్త సందేశము సరైనదో కాదో తెలిసికోడానికి, వారు సహజాతీతమైన శక్తులను కలిగియుండుట వారికి అవసరమై యుండింది. ప్రభువు చేత బోధింపబడిన ఈ సందేశం పరిశుద్ధాత్మ అనుగ్రహించిన అద్భుతకరమైన వరముల ద్వారా దేవుని చేత కంటికి కనబడినట్టుగా

ఆమోదింపబడిందనే విషయాన్ని హెబ్రీ పత్రిక రచయిత రూఢిపర్చాడు. ఇది నిజమనుటకు దైవిక శక్తి ప్రదర్శింపబడవలెనను అవసరతను నూతన ప్రత్యక్షత కోరింది. ఉదాహరణ పునఃరుత్థానుడైన యేసు సందేహపడుచుండిన తోమాకు అగుపించడం గూర్చి చెప్పడం ద్వారా యోహాను తన సువార్తలో పరకాష్టకు చేరుకున్నాడు. ఆనాటి ఆదివారం దినాన తోమా యేసును చూచినప్పుడు, "నా ప్రభువా, నా దేవా!" అని ఒప్పుకున్నాడు (యోహాను 20:28). ఆ తరువాత యోహాను యొక్క సంగ్రహ సహితము ఆరంభమవుతుంది:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను, అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు బాప్తిస్మము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30, 31).

సంపూర్ణ రక్షణ లేఖనములను చదువుచూ, నమ్ముచూ, మరియు లోబడుచుండగా, వాటి యందలి విశ్వాసము ద్వారా సంపాదించుకొనబడితుంది. కాబట్టి, మనము నమ్మడానికైతేనేమి మరియు రక్షింపబడుటకైతేనేమి మనకు ఆధునిక అద్భుతాలు అవసరములేదు. అవసరమైన వాటిని దేవుడు ఎందుకు చేస్తాడు?

మన ప్రభువు మరణించిన తరువాతి కేవలము ఏబది దినముల అనంతరం ఆయన యొక్క వ్యక్తిగతమైన పునఃరుత్థానములో వేలాది మంది విశ్వాసముంచారనే వాస్తవాన్ని, ప్రాచీన మరియు ఆధునిక సంశయవాదులు పునరుత్థానమునకు సంబంధించి చేయుచున్న సకల నిరాకరణలు ఏ మాత్రమును మార్చజాలవు. ఆయన పునఃరుత్థానము గూర్చి వారు ఒప్పింపబడక ఉండియుంటే, యెరూషలేములో సంఘము ఆరంభమయ్యేదే కాదు. క్రొత్త నిబంధన తన దృష్టిని ఈ గొప్ప అద్భుతకార్యముపై కేంద్రీకరించుచున్నది. వాక్యమును దృఢపర్చుట నానా విధములైన ఆత్మసంబంధమైన శక్తుల ("వరముల") ఉద్దేశమై యుండిందని హెబ్రీయులకు 2:3–4 రూఢిపర్చుచున్నవి. ఇదంతా నెరవేరిన మీదట, ఇటువంటి శక్తులు తరువాతి తరములకు, అనగా లేఖనములలో బయలుపరచబడిన శక్తిమంతమైన వాక్యము కలిగియున్నవారికి అవసరమై యుండలేదు.

రూఢిపరచబడిన సందేశం పలుమార్లు నిరంతరాయమైన అద్భుతముల ద్వారా పునఃరూఢిపర్చబడాల్సిన అవసరంలేదు. అమెరికా దేశంలో సర్వోచ్ఛ న్యాయస్థానం ఏదైన ఒక వ్యాజ్యెము విషయంలో ఒక పూర్వనిర్దేశమును ఒకసారి ఇచ్చిందంటే, తద్వారా స్థాపింపబడు సూత్రము సత్యమైనదిగా నిలిచియుంటుంది గనుక స్థాయి న్యాయస్థానాల్లో అది వర్తింపజేయబడుతుంది. అదే విధంగా, దేవుని వాక్యం సమస్త యుగలముల కోసం ఒక్కసారే రూఢిపర్చబడింది.

అద్భుతకరమైన సూచక క్రియలు అపొస్తలత్వమునకు రుజువై యుండినవి (2 కొరింథీయులకు 12:12) మరియు అవసరమైయుండినంత కాలం అవి కొనసాగినవి. **సూచక క్రియలు** మరియు **అద్భుతములు** ఒకే విషయానికి సంబంధించినవై కొద్ది మాత్రపు తేడా కలిగియుండిన దృక్పథములై యుండినవి. అద్భుతకరమైన సంఘటన దేవుడు మరియు సంబంధిత వార్తాహరుని గూర్చి ప్రేక్షకునికి ఒక సందేశమును తెలియజెప్పుచున్నదని "సూచక క్రియ" సూచించింది. ఈ సూచక క్రియలు "అద్భుతములు" అని పిలువబడి యున్నవి

ఎందుకనగా అవి ప్రేక్షకుల మనస్సుల్లో ఆశ్చర్యమును పుట్టించినవి. అద్భుతకార్యములు చేయబడలేదని ఏ ఒక్కడైనను సహేతుకంగా తర్కించలేకపోయాడు; ఈ క్రియలు అపవాది శక్తి చేత చేయబడినవని చెప్పడం ద్వారా మాత్రమే వారు తమ ఆక్షేపణను తెలియజేసారు (మత్తయి 12:22-28).

**అద్భుతములు** మరియు ప్రత్యక్షత జంటగా కలిసియుండినవి ఎందుకనగా, నూతన ప్రత్యక్షతలకు నూతన ధ్రువీకరణము ఆవశ్యకమయ్యింది. దేవుడు నూతన ప్రత్యక్షత నిచ్చినప్పుడు, సందేశమును ప్రకటించుచుండినవానికి ఆయన దైవికమైన ఆమోదమునకు గుర్తుగా శక్తులను సమకూర్చాడు. ఇశ్రాయేలీయులు మరియు ఐగుప్తు దేశమును పరిపాలించుచుండిన ఫరో యొద్దకును మోషే పంపబడినప్పుడు అతడు "అద్భుతకార్యములు చేసాడు (నిర్గమకాండము 4:1-9, 29, 30). నయమానును - రాజు తరువాత అధికారం తన చేతుల్లో ఉండిన సిరియా దేశ సైన్యాధిపతిని - ఎలీషా స్వస్థపర్చాడు మరియు దేవుని శక్తి గూర్చి అతనిని ఒప్పించాడు. నిస్సందేహంగా, అతని ద్వారా, అతని దేశ ప్రజలలో కొందరు సహితం నిజమైన దేవుని యందు విశ్వాసముంచారు (2 రాజులు 5).

నూతన లేఖనము మరియు అద్భుతములు జంటగా ఉంటాయనే విషయం మితిమీరి నొక్కివక్కాణింపబడజాలదు. "మీ నూతన లేఖనములు ఎక్కడున్నాయి?" అని ప్రశ్నిస్తూ, అద్భుతములు చేయడానికి శక్తి కలదని సాధికారపూర్వకంగా చెప్పుకొనువారిని ఒకడు సవాలు చేయవచ్చు.[7] అదే విధంగా, "యేసు మరియు అపొస్తలులు చేసిన అద్భుతములతో పోల్చబడగల మీ అద్భుతములు ఎక్కడున్నాయి? ఉదాహరణ, మీరు మృతులలో నుంచి ఎవరిని లేపారు?" అని ప్రశ్నిస్తూ, "నూతన లేఖనములను" రచించువారిని మరొకడు సవాలు చేయవచ్చు.

క్రీస్తు సందేశం నిజమైన అద్భుతముల చేత దృఢపరచబడింది (యోహాను 20:30; మార్కు 2:10-12 చూడుము). పాపములను క్షమించడానికి క్రీస్తుకు శక్తి మరియు అధికారముండినవనే సత్యమును మార్కు 2వ అధ్యాయంలోని అద్భుతము రుజువుచేసింది. యేసు ఒక కుంటివానిని బాగుచేయగలిగాడు, సహజంగానే అదొక సహజాతీతమైన చర్యయై యుండింది, కాబట్టి ఆయన దేవుని స్థానంలో ఉంటూ తన కార్యకలాపములను కొనసాగించుచుండెను గనుక పాపములను సహితం క్షమింప గలిగియుండెననే సత్యం స్పష్టమయ్యింది. అద్భుతములు చేసినవాడు దేవునికి ప్రతినిధియై యుండెనని చెప్పుకొనడానికి, అద్భుతములు చేయుటకుండిన శక్తులు నిదర్శనమై యుండినవి.

అద్భుతముల చేత దైవిక సందేశముల గూర్చిన ధ్రువీకరణము హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన సమయానికి, గతంలో అవశ్యముగా ఉండింది. ఈ విషయం 2:2-4లోను మరియు మరొక చోటను ధ్వనింపునిచ్చుచున్నది (మార్కు 16:20, యోహాను 20:30, 31 చూడుము). మార్కు సువార్త వ్రాయబడటం పూర్తయ్యేనాటికి, "వాక్యమును స్థిరపరచుచుండిన" సూచక క్రియలు (మార్కు 16:20) పూర్తయ్యాయి. అధికారములియ్యబడుట, లేదా **పరిశుద్ధాత్మ వరములియ్యబడుట**, వాటి చేత సమకూర్చబడిన అద్భుతములు చేయు శక్తులు దేవుని వాక్యం చేత చాలినంతగా దృఢపరచబడినంత వరకు నిలిచియుండినవి; ఆ తరువాత అవి గతించిపోవును (1 కొరింథీయులకు 13:8-10; ఎఫెస్సీయులకు 4:8-13). దృఢపరచబడిన దేవుని చిత్తము, అవసరమైన మార్గనిర్దేశనమునంతా సమకూర్చగలిగిన

విషయం, "వరముల" అవసరాన్ని అంతమొందించింది. సంఘంలో అత్యధికంగా అవశ్యకమై యుండిన విషయాన్ని పౌలు సూచించాడు – ప్రేమ – ఇది ఈ రోజుల్లో మనకు (మరియు మొదటి శతాబ్దము నాటి విశ్వాసులకు) అద్భుతములు చేయగల ఏ శక్తి కంటెను ఎంతో ఎక్కువగా అవసరమై యున్నది. ఏది ఏమైనా, యేసు చేసిన అద్భుతములను హెబ్రీ పత్రిక పాఠకులు బాగుగా ఎరిగియుండిరి, ఎడతెరిపిలేని నిశ్చయత వారికి అవసరం లేకుండింది, అయితే వారికి ఈ పత్రిక బోధించిన అదనపు బోధలు అవసరమయ్యాయి.

ఇశ్రాయేలీయులు కనాను దేశములోనికి ప్రవేశించినప్పుడు ఆకాశము నుంచి కురియుచుండిన మన్నా ఆగిపోయినట్టుగానే, వాక్యము ద్వారా పరిపక్వము చెందుచు, వరములు అవసరమై యుండిన "బాల్యమును" సంఘము విడిచిపెట్టినప్పుడు అద్భుతములు కూడ ఆగిపోయాయి. దేవుడు తన ప్రజల కొరకు నిరంతరాయంగా అద్భుతములు చేసిన సుదీర్ఘమైన ఒక యుగం ఎన్నడును ఉండలేదు – ఎన్నడైనను ఉండాలని ఉద్దేశింపబడలేదు. ఇశ్రాయేలులో అనేక మంది కుష్ఠరోగులుండినను వారిలో ఏ ఒక్కడైనను స్వస్థపరచబడలేదు కాని, సిరియా దేశస్థుడైనా నయమాను, కుష్ఠ వ్యాధి నుంచి స్వస్థపరచబడినవాని గూర్చి, ప్రస్తావించడం ద్వారా యేసు ఈ విషయాన్ని సూచించాడు (లూకా 4:27).

"వరములు" (*merismos*) అనగా "పంచబడిన విషయాలు" లేక "నియమింపబడిన పనులు" అని అర్థం. ఈ పదము రోమా 1:11లో పౌలు ప్రయోగించిన "ఆత్మ సంబంధమైన కృపావరము"నకు (*charisma*)కు వాడబడిన అదే పదము కాదు. ఆ పదమునకు బహువచన రూపమైన *charismata* కూడా ఉన్నది (రోమీయులకు 12:6; 1 కొరింథీయులకు 1:7; 12:4, 9, 28, 30 చూడుము). హెబ్రీయులకు 2:3–4లోని ప్రతి ఒక్క విషయం దేవుని సందేశాన్ని దృఢపర్చడానికి ప్రయోగింపబడింది. నిజమే, *merismos* అనే పదం మరియు "ఆత్మసంబంధమైన కృపావరముల" విషయంలో మరొక చోట వాడబడిన *charisma* అనే పదం ఒక్కటి కావు; కాని ఒక పదంలో రెండవ పదం కలుపబడి లేదనుకోడానికి లేదు.

సూచక క్రియలు అపొస్తలిక అధికారమునకు భక్తిసంభ్రమమును గౌలుపు గౌరవమును పుట్టించినవి (అపొస్తలుల కార్యములు 2:43). అపొస్తలుల కార్యములు 6:6–8 తరువాత, ఇటువంటి శక్తులు అపొస్తలులు వ్యక్తిగతంగా వెళ్లిన ప్రతి చోట ప్రసాదింపబడినవి (అపొస్తలుల కార్యములు 8:14–17; 19:1–6; రోమీయులకు 1:11; 1 కొరింథీయులకు 12:8–10). అపొస్తలులు వ్యక్తిగతంగా వెళ్లలేకపోయిన లేదా వెళ్లని చోట్ల, ఇటువంటి వరములను ఇతరులకు అందజేయడానికి అవసరమైయున్న అధికారము లేక శక్తి గలవారు ఒక్కరైనను లేకుండిరని మనము చెప్పుకొనవచ్చు! యేసు మరియు అపొస్తలులు మృతులనులేపారు (అపొస్తలుల కార్యములు 9:36–43); ఈ నాడు సజీవులుగా నున్న ఏ ఒక్కరును దీనిని చేయజాలరు. అబద్ధ అద్భుతములను చేయుచున్నవారి విషయంలో మనము ఎల్లప్పుడు అప్రమత్తులమై యుండాలి, ఏలయనగా అద్భుతములు చేయశక్తికలదను "మోసముచేయు శక్తి" చేత దూరముగా తొలగింపబడునట్లు సత్యమును విశ్వసించనివారిని లేదా ప్రేమించనివారిని దేవుడు అనుమతిస్తాడు (2 థెస్సలొనీకయులకు 2:9–11; మత్తయి 7:21–23 చూడుము).

### క్రీస్తు బలియాగము మరియు ఆయన హెచ్చింపబడుట (2:5-18)

క్రీస్తు దేవదూతల కంటె తక్కువ వాడుగా చేయబడుట, మరణమును అనుభవించుట (2:5-8)

**5మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు.**
**6అయితే ఒకడు ఒక చోట ఈలాగున దృఢముగా సాక్ష్యమిచ్చుచున్నాడు**
**-నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?**
**నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?**
**7నీవు దేవతలకంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసితివి**
**మహిమాప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసితివి**
**నీ చేతి పనులమీద వానికధికారము అనుగ్రహించితివి**
**8వాని పాదములక్రింద సమస్తమును ఉంచితివి.**
**ఆయన సమస్తమును వానికి లోపరచినప్పుడు వానికి లోపరచకుండ దేనిని విడిచిపెట్టలేదు. ప్రస్తుతమందు మనము సమస్తమును వానికి లోపరచబడుట ఇంకను చూడ లేదుగాని,**

**వచనము 5.** 2:1-4లోని మందలింపు తరువాత, రచయిత యేసు దేవదూతల కంటె ఉన్నతమైనవాడను తన తర్కమును రచయిత మరలా చేపట్టాడు.

**ఆ రాబోవు లోకము**, మనమిప్పుడు జీవించుచున్న మెస్సీయ యుగమై యున్నది (6:5-6 చూడుము). ఆ యుంగం యేసు రాజుగా పరలోకమందు పట్టాభిషేకం చేయబడుటతో, అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం ప్రకారం ఆ రాదజ్యమును పాలించడానికి పరిశుద్ధాత్మ ఆరంభించినప్పుడు, ఇదే విషయం ఇహ లోకమందును విదితముగుట ఆరంభమయ్యింది. ఎవరు ఏమనుకున్నా, అనేకులు అనేక విధాలుగా ఆలోచించినా, యేసే ఈ యుగమును పరిపాలించుచున్నాడు (మత్తయి 28:18). మనము కూడా యేసు దాసులుగా, అపొస్తలులు దేవుని ప్రజలును పరిపాలించుచున్న యుగంలో జీవిస్తున్నాము. వారు ఈ పరిపాలనా అధికారాన్ని ఎలా కైవశం చేసుకున్నారు? వారి రచనలలో వారికి బోధింపబడిన బోధల ద్వారా పరిశుద్ధాత్మ వారిని నడిపించుట ద్వారానే దానిని సాధించారు (మత్తయి 19:28).

“ఆ రాబోవు లోకము” అనే పదజాలమును యేసు రెండవసారి వచ్చిన తదనంతర కాలమునకు వర్తింపజేయడం, హెబ్రీ పత్రిక బోధకు సంబంధించినంత వరకు దానిని అర్థరహితమైనదానిగా చేయడమవుతుంది. గ్రంథకర్త యేసుకున్న ప్రస్తుత ఔన్నత్యమును చూపించుచుండెను, ఎప్పుడో భవిష్యత్తులో వెయ్యేళ్ల పరిపాన కాలంలో ఉండే ఔన్నత్యమును కాదు.

**మనము మాటలాడుచున్న** అనే పదజాలము హెబ్రీ పత్రిక మొదట ఒక ప్రసంగం మాదిరిగా ఉపదేశింపబడిందని చెప్పుచున్న ఒక సూచనయై యుండవచ్చు. హెబ్రీ పత్రిక తొల్దొలుత ఒక ప్రసంగముగా ఉపదేశింపబడిందనే విషయాన్ని తగుమాత్రపు జాగ్రత్తతో చదివే పాఠకుడు గుర్తించగలడు.

**వచనము 6. అయితే ఒకడు ఒక చోట ఈలాగున సాక్ష్యమిచ్చుచున్నాడు** అనంటే,

కీర్తనలు 8:4-6 వరకు వ్రాసి అసలు కీర్తనకారుడు తెలియదని, లేదా దీని ఆధారం కేవలం దైవికమైన ప్రేరేపణలేని ఒక మానవ రచయితనే అని అర్థం కాదు. విశేషంగా, ఇతరమైన అన్నిటిని మించి సందేశమే ముఖ్యమనేది తెలియజెప్పబడుతున్న అసలు విషయమై యున్నది. హెబ్రీయులకు 4:4లో కూడ ఇటువంటి వ్యక్తీకరణమే కనబడుతుంది: "యేడవ దినమును గూర్చి ఆయన యొక చోట చెప్పియున్నాడు." ఈ మాటల మూలమును గ్రంథకర్త ఎరిగియుండెననేది విదితంగా తెలియుచున్నది. మూల గ్రంథ పాఠము యొక్క గ్రంథకర్త ఎవరో కచ్చితంగా ఎరిగియుండియు, ఫిలో కూడ ఇటువంటి పదసముదాయమునే ప్రయోగించాడు.[8] మూలాధారం దేవుడే అయినప్పుడు, ఒకడు మానవ ఆధారాన్ని గుర్తించాల్సిన అవసరమే లేదు.

**నరపుత్రుడు**, కీర్తనలు 8:4లో నుంచి తీసికొనబడిన ఉల్లేఖనము, ఆ కీర్తనలో మర్త్యులైన సమస్త మానవులను సూచిస్తుందని స్పష్టమవుతుంది. తనను గూర్చి తాను యేసు ఎక్కువగా ఇష్టపడిన అభివ్యక్తము ప్రవచనాత్మకంగా కీర్తనకారుని చేత ఉద్దేశింపబడిందనేది సాధ్యమని కొందరికి అగుపిస్తుంది, కాని ఈ పదజాలము "మానవాళి"కి మాత్రమే ప్రతినిధిగా నిలువాలనేది హెబ్రీ భాషా కావ్య రచన యొక్క సమానాంతరమైన ఆవశ్యకతయై యున్నది. బ్రూస్ ఇలా రచించాడు, "యేసు తనను గూర్చి తాను మనుష్యకుమారుడని చెప్పుకొనడానికి మొదలుపెట్టినప్పటి నుంచి, ఈ వ్యక్తీకరణము క్రైస్తవులకు పదవ్యుత్పత్తి ప్రకరణమునకు సంబంధించిన దాని శక్తికి ఆవల, ఒక సహజార్థము నిచ్చుచుండిదనేది ఒక వాస్తవముగానే నిలిచిపోతుంది, గనుక హెబ్రీ పత్రిక రచయితకు కూడా ఇది ఇదే సహజార్థము నిచ్చియుంటుంది."[9]

అనగా, "నరపుత్రుడు" అనే వ్యక్తీకరణము "మానవుడు" అని అర్థమిచ్చుచుండిందని మరొక మాటలో చెప్పుకొనవచ్చు, కాని అది క్రీస్తు విరోధికి నమూనాగా ఉండినవానిని కూడ సూచించినది.[10] "నరపుత్రుడు" అనే మాట యేసు గూర్చి ఇతర చోట్ల అనేక పర్యాయములు ప్రయోగింపబడింది గనుక (ఉదాహరణ దానియేలు 7:13, మరియు క్రొత్త నిబంధనలో 80సార్ల కంటె ఎక్కువ పర్యాయములు), మొదటి అన్వయము మానవునికిని, రెండవ అన్వయము క్రీస్తు మరియు ఆయన ఏలుబడికిని వర్తింపజేయుటనుబట్టి ఈ వాక్యబాగమునకు రెండు అర్థాలున్నాయనే దృష్టికోణంలో దీనికి పరిష్కారము లభించవచ్చు. "నరపుత్రుడు" అనే మాట మానవ జాతిని మాత్రమే సూచంచుచున్నట్లయితే, దేవుడు అల్పుడైన మానవుని గూర్చి ఎంతగానో చింతిస్తూ వాని యెడల ఎంతో ఆసక్తిని కనుపరుస్తున్నాడనేది కీర్తనకారుని ఆశ్చర్యమై యుండింది.[11]

9వ వచనంలో సామాన్య మానవునికిని క్రీస్తునకును, అనగా దేవుడు ఎవరినైతే సమస్త విషయాలకు - మరణముతో సహా (8వ వచనం ధ్వనిస్తున్నట్టుగా, ఇంకను మానవుని ఆధీనంచేయబడని ఒక విషయం) - పైన ఉంచినవానికిని గల ఒక తారతమ్యము వెలికి తీయబడింది. యేసు, దేవుని చిత్తమునకు లోబడుచుండిన విషయాలలోని ఒక భాగంగా మరణమును ఇష్టపూర్వకంగా కలుపుకున్నాడు. ఆయన మనందరివలెనే, మరణించాల్సి వుండింది. ఆయన దేవదూతల కంటె "కొంచెము తక్కువవాడుగా" చేయబడెని వచనములు 7 మరియు 9 చెప్పుచున్నవి, ఇది యేసు ఇహలోకములో గడుపనైయుండిన కాలమును సూచించుచున్నది.

యేసు యొక్క ఆధిపత్యమును గూర్చి దృక్పథం ఇతర లేఖనములను పరస్పరం వ్యతిరేకించడం లేదు, కాని అది మనము జావాబు చెప్పజాలని ప్రశ్నలను లేవదీయుచున్నది. ఉదాహరణ దేవదూతలు ఆయనను కాపాడుచుందురు (మత్తయి 4:5, 6; కీర్తనలు 91:11, 12 చూడుము), కాని వారు ఈ పనులను యేసు ఆజ్ఞాపిస్తే చేసారా లేక తండ్రి వారికి నియమించిన పనులనుబట్టి చేసారా? కచ్చితంగా, యేసు వారికి ఆజ్ఞాపించి యుంటాడు, అందుకే వారు ఆయనకు గెత్సెమనే తోటలో తోడ్పడ్డారు (లూకా 22:43); కాని దేవదూతల సహాయం కోసం ఆయన “తన తండ్రిని వేడుకొనవలసి యుంటుందని” తెప్పాడు (మత్తయి 26:53). ఆయనకు వారిపై అధికారం ఉండియున్నట్లయితే, తండ్రీ ద్వారా గాక, తానే సొంతంగా వారికి ఆజ్ఞాపింపలేకపోయాడా?

దేవుడు సృజించిన బ్రహ్మాండమైన ఈ విశాల విశ్వంతో పోల్చి చూచినట్లయితే, మానవుడు ధూళిలోని నలుసు మీద నున్న నలుసై యున్నాడు. సర్వశక్తిమంతుడైన సృష్టికర్త చేత, మన “ఈ భూగ్రహమును” “దర్శించిన” వాని చేత కృప మరియు మహిమ మనకు ప్రదానం చేయబడుట ఎంత ఆశ్చర్యజనకమైన విషయమై యున్నది కదా! సహజంగానే, క్రీస్తు రాకడ, ఆయన సాపేక్షంగా ఇంత చిన్నదైన మన గ్రహాన్ని దర్శించడంలో అత్యంత ప్రాధాన్యమైన విషయమై యుండింది. మన ప్రాధాన్యత ఇంత అల్పమైనదై యున్నప్పటికిని, దేవుడు మనలను “దర్శించాడు” (వచనము 6; KJV)

దేవుడు మానవుని **గూర్చి ఆందోళన చెందుచున్నాడని** NASB చెప్పుచున్నది, ఇది మౌలిక పదమును న్యాయసమ్మతంగా అనువదించుచున్నది, ఆయన త్రోవను వెళ్తూ, కొంత సేపటి కోసం “దర్శించడము” కంటె ఎక్కువైన కార్యమే చేస్తాడు.[12] అనాథలను మరియు దిక్కులేని విధవరాండ్రను “దర్శించుట” అనగా అటువంటి వారిని చూడటానికి మాత్రమే వెళ్లిన దాని కంటె ఎక్కువైన కార్యమై యున్నదని యాకోబు 1:27 సూచించుచున్నది; అది వారిని “పరామర్శించుటయై” యున్నది. “యేసేపు తన సహోదరులను చూచి, ‘నేను చనిపోవుచున్నాను, కాని దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి (“మిమ్మును దర్శించును”; KJV), యీ దేశములో నుండి తాను అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసి యిచ్చిన దేశమునకు మిమ్మును తీసికొనిపోవునని’ చెప్పెను” (ఆదికాండము 50:24). దేవుడు తన ప్రజలను దీవించుటకుగాను ఆయన వారిని “దర్శించుట” ఆయనకు అదొక ప్రత్యేకమైన చర్యయై యుండింది; యేసు క్రీస్తు ఈ లోకానికి రావడం ద్వారా మానవజాతి యెడల ఇదే జరిగింది. “యేసు యొక్క అప్రాధాన్యతనుబట్టి దేవుడు ఆయను దర్శించునని” చెప్పుకొనడం ఎంతో ఎబ్బెట్టుగా ఉంటుంది. “ఇది మొత్తంమీద మానవ జాతిని సూచించుచున్నది, యేసు క్రీస్తు వ్యక్తిగతంగా ఎంచబడినందు వలన కాదు, అని కొందరు ఆరోపించినట్లుగా, ఇది దాని [కీర్తనలు 8] నుంచే, మరియు అపొస్తలులు తర్కమునకు గల ఆస్కారము నుంచి విదితమగుచున్నదని” Robert Milligan చెప్పాడు.[13]

**వచనములు 7, 8. నీవు దేవదూతల కంటె వానిని [మానవుని] కొంచెము తక్కువ వానిగా చేసితివి** (వచనము 7). ఇది కీర్తనలు 8:5లో నుంచి తీసికొనబడిన ఉల్లేఖనమై యున్నది. “దేవదూతలు” అని అనువదింపబడిన పదము హెబ్రీ మూల గ్రంథ పాఠములో “దేవుళ్లు” (’*elohim*) అయియున్నది, కాని ఈ పదము “దేవికమైన ఉనికిగల ప్రాణుల” అని

అర్థమీయవచ్చు. LXX, "దేవదూతలు" అని అనువదించుట ద్వారా కీర్తనకు సంబంధించిన సరైన ఆలోచనను ఇచ్చుచున్నదని ఇది సూచించున్నట్టు అగుపిస్తుంది. కీర్తనలు 8:5లోని *'elohim* అను పదమును NASB "దేవుడు" అని అనువదించుచున్నది, కాని KJV "దేవదూతలు" అని అనువదించుచున్నది.

మానవుడు ఈ లోకంలో జీవించుచున్నంత కాలము వాడు నిరంతరం దేవదూతల కంటె తక్కువైనవాడై యుంటాడు. ఈ కాలము, NASBలో ఉన్నట్టుగా, నిత్యత్వము దృష్ట్యా, "కొంచెము కాలము" అని ఎంచబడవచ్చు. యేసు "కొంచెము కాలము" వరకు మాత్రమే మన వలె ఉండెను. విషయం ఇదే అయినట్లయితే, మొదటి ఆదాము మూలమున వాడు కోల్పోయిన లోకము మరియు వాని గమ్యముపైని అధీనమును మానవుడు, కడపటి ఆదాము (క్రీస్తు) ద్వారా మాత్రమే, సంపాదించుకొనగలడని గ్రంథకర్త సూచిస్తున్నాడని అర్థమవుతుంది. ఆది యందు మానవుడు ఇటువంటి అధీనమును కలిగియుండునట్లు సృజింపబడ్డాడు. ఆదాము చేసిన పాపము వలన పోగొట్టుకొనబడిన మరణముపైని అధీనము క్రీస్తునందు మాత్రమే తిరిగి పొందగలడు. ఈ వాస్తవము, **ప్రస్తుతమందు మనము సమస్తమును వానికి లోపరచబడుట ఇంకను చూడలేదుగాని** అనే వాంగ్మూలమును వివరించుచున్నది (వచనము 8). సమస్తమును మానవుని క్రింద ఉంచబడకపోగా, అవి, సహజంగానే, క్రీస్తు అధీనంలో ఉంచబడి యున్నవి.

"దీనికి మరనమునకు సంబంధింతిన దాని కంటె ఎంతో ఎక్కువైన భావమున్నది, ఏలయనగా మానవుని అధీనములో లేని పుడమి ఎక్కువగా ఉన్నదని" నీవనవచ్చు.[14] జంతువులు, వాతావరణ శక్తులు, మరియు మానవుని అధీనములో లేని భూమి యొక్క పైపొరల నిర్మాణము గూర్చి ఒకసారి ఆలోచించండి. ఒకానొక దినాన మానవుడు ప్రతి జంతువును, వాతావరణంలోని శక్తులన్నిటిని, మరియు భూమి మేరకుస మానవుడు జీవితాన్ని పొడిగించవచ్చు, కాని మరణం కాని అధికారమునకు అందజాలనంతటి ఆస్కారముగలదై యున్నది. ఇది ఈ వాక్యభాగము యొక్క సందేశంలో ఒక భాగమై యున్నది.

క్రీస్తు మన రక్షణకర్త (2:9–13)

**9దేవుని కృపవలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు, దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొందినందున, మహిమాప్రభావములతో కిరీటము ధరించిన వానిగా ఆయనను చూచుచున్నాము. 10ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన నేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును. 11-12పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధపరచబడువారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువుచేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక**

**–నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజముమధ్య నీ కీర్తిని గానము చేతును అనేను,**

**మరియు**

**[13]–అనే నాయనన నమ్ముకొనియుందును**

**అనియు**

**–ఇదిగో నేనును దేవుడు నాచ్చిన పిల్లలును అనియు చెప్పుచున్నాడు.**

మానవుని అధికారం క్రింద ఏమేమి ఉంచబడి యున్నవనేది కాదు, కాని యేసు మన కోసం జయించిన విషయమేమై యున్నదనేదే మనము ప్రత్యేకమైన ఆసక్తి కలిగియుండాల్సిన అంశమై యున్నది. కాబట్టి, "మన గొప్ప విమోచకుడు మన కోసం ఏంచేసాడు?" అని మనలను మనము ఇప్పుడు ప్రశ్నించుకుందాము.

**వచనము 9.** ప్రత్యేక ఉద్దేశంతో కూడినదై యుండిన ఈ కొంచెము కాలములో ఆయన తనను తాను **దేవదూతల** కంటె తక్కువైనవాడుగా తగ్గించుకున్నాడు. యేసు "దేవదూతల కంటె కొంచెము తక్కువాడుగా" చేయబడినాడని NIV మరియు KJV చెప్పుచున్నవి. **కొంచెము కాలము** అనేది గ్రీకు పదములకు ఉత్తమమైన అనువాదమై యుంటుందని ఇప్పుడు భావింపబడుచున్నదని Gerald F. Hawthorne చెప్పుచున్నాడు.[15] ఈ పదసముదాయము అనువదింపబడిన విధానంతో నిమిత్తము లేకుండా, అవగాహన మాత్రం అదే అయియుంటుంది. ఆయనకు నియమింపబడిన కాలము కొరకు, యేసు దేవదూతల హోదా కంటే తక్కువైన ఇహలోక జీవితమును ధరించాడు. మరణించుటకు ఆస్కారముగలవాడగునట్లు ఆయన తనను తాను ఇంతటి నిగర్వమైన స్థితికి తగ్గించుకున్నాడు. దేవదూతలు మరణించరనేది ఎంత నిజమో, నశించిన పాపులను వారు రక్షించలేరనేది, సరికదా మానవునికి మరణముపైన పెత్తనాన్ని పునఃరుద్ధరించలేరనేది కూడా అంతే నిజం.[16]

ఈ విభాగం, 2:9–13, విమోచకుడు శ్రమనొందాలని దేవుని ప్రణాళికలో ఉండిందనే విషయాన్ని బయలుపర్చుచున్నది; గనుక విమోచకుడు అనుభవించిన బాధ యాదృచ్ఛికంగా అనుభవించింది కాదు. ఈ విమోచనా ప్రక్రియకు గంభీరమైన ప్రారంభకుడు దేవుడే అయియుండెనని కూడా ఈ వాక్యభాగం మనకు తెలియజెప్పుచున్నది.[17] అనేక మంది కుమారులను మహిమలోనికి తేవలెననేది ఆయన యొక్క అంతిమ లక్ష్యమై యుండింది.

మరణము వలన కలుగు బాధననుభవించుటకు యేసు ఈ లోకానికి వచ్చాడు. "కొరకు" అనే పదం *huper* అయియుండి, "ఒకరి పక్షంగా," లేదా ప్రత్యామ్నాయంగా స్వయం బలియాగమను అర్థము నిచ్చుచున్నది. క్రీస్తు నాకు బదులుగా, నా స్థానంలో మరణించాడు. సిలువపై ఆయన నా స్థానాన్ని తీసుకున్నాడు! కాబట్టి మనము, "క్రీస్తునందలి దేవుని కృపనుబట్టియే, ఇదిగో నేను ముందడుగు వేయుచున్నానని" ధైర్యముతో చెప్పగలము. యేసు ఈ లోకానికి రావడం, మరణించడం, మరియు హెచ్చింపబడటం, అన్నీ కూడా "దేవుని కృప వలననే" నెరవేరాయి. ఆయన "ప్రతి మానవుని" కొరకు, ఒకడు పరిశుద్ధుడైనా లేదా పాపియైనా, వాని కొరకు మరణించడానికి ఇష్టపడుచుండెను. ఈ విధంగా ఆయన తన శత్రువుల కొరకు సహితం శ్రమనొందాడు (రోమీయులకు 5:8–10).

మన రక్షకుని నరావతారము, మరణము, ప్రాయశ్చిత్తము, మరియు మధ్యవర్తిత్వము దేవుడు మన యెడల కలిగియున్న ఆయన ప్రేమ ద్వారా అవి మన కోసమే (యోహాను 3:16). శ్రమనొందడానికి ఆయన ఇష్టపడుచుండుటనుబట్టి, తద్వారా

విధేయతను నేర్చుకొనుచు (5:8, 9), "ఆయనకు విధేయులగువారందరి" రక్షకుడై, ఆయన ఇప్పుడు **మహిమా ప్రభావములతో కిరీటము ధరింపజేయబడి యున్నాడు** (5:9), ఆయన మనకు మహిమాన్వితుడైన విమోచకుడై యున్నాడు, మరియు ఆయనకు లోబడువారందరు ఏర్పరచుకొనబడినవారగుదురు. ఇతరులు, వారు ధనవంతులైనప్పటికిని, క్రీస్తు ద్వారా మనము కలిగియున్న ఈ ధనముతో పోల్చి చూచినట్లయితే, అష్టదరిద్రులై యున్నారు.

క్రీస్తు **ప్రతి మనుష్యుని** కొరకు మరణించాడు, "ఏర్పరచుకొనబడినవారు" అని పిలువబడే వారి కొరకు మాత్రమే కాదు. క్రీస్తు మరణమునకు సంబంధించిన ఈ ధ్రువీకరణమునకు "పరిమితమైన ప్రాయశ్చిత్తము" అని పిలువబడే సిద్ధాంతముతో పోలిక లేదు.[18] ఏర్పరచుకొనబడనివారు నాశనమయి ఎటువంటి నిరీక్షణయైనను లేనివారైనట్లయితే, ఆయన మరణము, కనీసం మానవ జాతిలో ఏర్పరచుకొనబడనివారి విషయంలోనైనా, నిరర్థకమైన బలియాగనే అవుతుంది. "ఏర్పరచుకొనడం ఇలా ఉంటుంది: దేవుడు నీ పక్షాన వోటు వేస్తాడు, దుష్టుడు నీకు విరోధంగా వోటు వేస్తాడు, నిర్ణయించు వోటు నీదే" Marshall Keeble చెప్పుచుండెను. ఇది ఎంత మామూలు మాటల్లో చెప్పబడిందో, అంత మంచి అవగాహనగలదై యున్నది.

ఆయన తనను తాను తగ్గించుకొనుట, అనగా మరణమగునంతగా తగ్గించుకొనుటనుబట్టియే, క్రీస్తు అంత అధికంగా హెచ్చింపబడ్డాడు. ఆయన హెచ్చింపబడినాడు గనుక ఆయన నామములో ప్రతి మోకాలు వంగుటకును, ప్రతి నాలుక క్రీస్తును ప్రభువుగా ఒప్పుకొనుటకును ఒక సమయం వస్తుందని పౌలు తాను ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో చెప్పుచున్నాడు. ఇప్పుడు జీవించియున్నవారిలో పేరెన్నికగన్నవారి గూర్చి ఆలోచించండి, వారు రాజకీయనాయకులైనా, సైన్యాధికారులైనా, లేదా వినోదం కలిగించుట కోసం నటించేవారైనా: వారందరు యేసు యెదుట వంగుదురు (ఫిలిప్పీయులకు 2:8–11). సమస్త జనులు, వారి వారి దృక్పథాలు ఏవైనా, ఒకానొక దినాన ఆయనను పూర్తిగా అంగీకరిస్తారు! యెషయా దినములలో, ఈ హెచ్చింపు ఆయన మరణము యొక్క పర్యవసానమై యుంటుందని వాగ్దానం చేయబడింది (యెషయా 53:12). క్రీస్తు ఇప్పుడు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి ఏలుచున్నాడు, అనగా ఆయన రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను కిరీటం ధరింపజేయబడి యున్నాడని అర్థం (1 తిమోతి 6:15; హెబ్రీయులకు 8:1; ప్రకటన 17:14 చూడుము).

"దేవుడు ఇంత గొప్ప శక్తి కలిగియున్నాడు కదా, అలాంటప్పుడు ఆయన తన కుమారుని యొక్క సర్వోచ్ఛమైన బలియాగమునకు బదులుగా, మానవాళి రక్షణార్థమై మరొక మార్గమును ఎన్నుకొనవచ్చునుకదా?" అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. "ఈ పాడు లోకం కోసం పరిశుద్ధుడును, ఆయన యొక్క అద్వితీయ కుమారుడునైనా వాడు మరణించడానికి అనుమతించు దేవుని గూర్చి నాకు అంత ఉన్నతమైన అభిప్రాయం కలుగడం లేదని" చెప్పేవాడు, దేవుని గూర్చి చెప్పడానికి బదులుగా వాడు మనకు తన గురించే ఎక్కువగా చెప్పుకొనుచున్నాడు. వాని సొంత జ్ఞానం ప్రేమగల మన తండ్రి జ్ఞానం కంటె ఎక్కువ గొప్పదై యున్నదని వాడనుకుంటున్నాడు! అలాగైతే సమస్త మానవులు ఎలా రక్షింపబడాలని అతడు ప్రతిపాదిస్తున్నట్టు? మరొక మార్గముండినట్లయితే, దేవుడు కచ్చితంగా దానిని అమలుచేసేవాడే.

**వచనము 10.** "రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారు" (1:14) "కుమారులు" అని పిలువబడి యున్నారు. యేసు "ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించాల్సి వుండింది" (వ 9), ఈ మాటలు ఇచ్చట "స్వాస్థ్యము పొందబోవువారు" మరియు "కుమారులు" అయియున్నవారికి పరిమితమై యున్నవి.

క్రీస్తు యొక్క మానవ స్వభావము – ప్రత్యేకంగా ఆయన మరణము – యూదులలో అనేకులకు ఒక అడ్డుబండయై యుండింది (1 కొరింథీయులకు 1:23, 24). "క్రీస్తు ఎల్లప్పుడు ఉండునని" వారు ఎరిగియుండిరి (యోహాను 12:34). వారి కోసం యేసు మరణమును అనుమతించిన మానవత్వం దేవుని ప్రణాళికలో భాగమై యుండిందనే విషయాన్ని హెబ్రీ పత్రిక రచయిత దిగజారిపోవుచుండిన యూదులకు చూపించడానికి బలవంతం చేయబడ్డాడు.

మన రక్షణ కార్యము నెరవేరునట్లు మరణించుట **ఆయనకు తగును** (వ 10). 10 వచనం, నిర్దిష్ట సిద్ధాంత సంగ్రహ రచనలోని ఈ విభాగమునకు "సిద్ధాంత వ్యాసమై" యున్నదని చెప్పుకొనవచ్చు (2:10–18). ఆయన శ్రమననుభవించుటలో **అనేకులైన కుమారులను మహిమకు తేవలెననేది** యేసు ధ్యేయమై యుండింది. యేసు పెదవుల నుండి జారిన ఇదే ఉద్దేశ్యమును మార్కు ఇలా చెప్పుచున్నాడు: "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు, గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను" (మార్కు 10:45). మన పాపములను కప్పివేసి, దేవుని గ్రంథంలో నుంచి వాటిని పూర్తిగా తుడిచివేయడానికి యేసు మరణించాడు; ఈ విధంగా దేవుడు తన ప్రేమను ప్రదర్శించాడు, గనుక మన ప్రతిస్పందన ఏమై యుండాలో మనము స్పష్టంగా చూడగలము (1 యోహాను 4:19).

దేవుడు మన యెడల కలిగియున్న తన గొప్ప ప్రేమను ప్రదర్శించడానికి క్రీస్తు మరణము అత్యుత్తమ సాధనమై యుండిందని "ఆయనకు తగును" అనే మాటలు ధ్రువీకరిస్తున్నాయి. "తగును" అనే పదము "అది ఈ విధంగానే ఉండాలి" అని అర్థమిచ్చునట్టుగా అరిస్టాటిల్ దానిని ప్రయోగించాడు. బ్రూస్ ఇలా రాస్తున్నాడు, "క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనడంలో" మనము గమనించుచున్న దానిని మించి, ఆయన యింత ఎక్కువగా లేదా యింత ఎక్కువ యోగ్యముగా ఆయన దేవుడని బయలుపర్చుకొనిన వివరం, యింకెక్కడా లేదు (2 కొరింథి 5:19).[19]

**ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవని వలన సమస్తమును కలుగుచున్నవో** అను మాటలు 1:2–4ను సూచించుచున్నవి, ఇచ్చట యేసు "సమస్తమునకు వారసుడని" పిలువబడుచున్నాడు. ఆయన తన శక్తిమంతమైన వాక్కు చేత "సమస్తమును నిర్వహించును." సమస్తము క్రీస్తు ద్వారా చేయబడింది (యోహాను 1:3; రోమీయులకు 11:36 చూడుము). సకల సృష్టి కూడా దేవుని మరియు క్రీస్తు యొక్క మహిమ కొరకే ఉన్నవి.

ఆయన మన రక్షణకు **కర్తయై** (NASB; NIV) మరియు "నేతృత్వం వహించువాడై" (KJV) యున్నాడు (12:1, 2 చూడుము). ఇచ్చట "కర్త" (*archēgos*) అని అనువదింపబడిన పదము "మార్గాన్వేషి" లేదా "అగ్రగామి" అని అర్థమిచ్చుచున్నది.[20] మన రక్షకుడైన క్రీస్తు, తద్వారా దేవుని "అనేకులై కుమారులు" మహిమలోనికి తేబడునట్లు రక్షణ జాడను అంతటా ప్రచారం చేసాడు.[21] King James కాలములో, Authorized (King

James) బైబిల్ తయారుచేయబడుటకు 1611లో అధికారాన్ని అప్పగించినవాని ఏలుబడిలో, సైన్యానికి "నేతృత్వం వహించినవాడు" యుద్ధరంగంలోనికి తన సైన్యాన్ని నడిపించుచువాడై యుండెను. ప్రాచీన కాలంలోని లౌకికమైన గ్రీకు రచనలలో, ఈ మాట ఒక పట్టణమును స్థాపించి, దానికి ఒక పేరుపెట్టి, దానిని సంరక్షించుటకు కాపలావానిగా ప్రవర్తించిన వీరున్ని సూచించింది.[22] ఇటువంటి వర్ణనాత్మకమైన బిరుదు నిశ్చయంగా క్రీస్తునకు, మహిమ లోనికి మనకు మార్గం చూపినవానికి, వర్తిస్తుంది!

మనలను **సంపూర్ణులనుగా** చేసి, సర్వశక్తిమంతుని మహిమాన్వితమైన సింహాసనము గల గదిలోనికి మన ప్రవేశాన్ని, నేడు సహితం, ఆయన సాధ్యం చేసాడు (4:15, 16). అలాగైతే, యేసు ఎలా "సంపూర్ణుడుగా" చేయబడ్డాడు? దాని క్రియా రూపమునకు సంబంధించినంత వరకు, "సంపూర్ణము" (*teleioō*) అనగా, "ఒక ప్రక్రియను సంపూర్తి చేయుటకు" అని అర్థం. ఈ సందర్భంలో "సంపూర్తి" అనేది శ్రమల ద్వారా సాధించబడింది.[23] క్రీస్తు "సంపూర్ణుడగుట" అనగా అంతకు మునుపు ఆయనలో ఏవో నైతిక లోపములుండినవని అర్థం కాదు; విశేషంగా, ఆయన మన ప్రధాన యాజకుడై యుండుటకు **శ్రమల ద్వారా** సంపూర్ణంగా యోగ్యుడుగా చేయబడినాడని అది సూచించుచున్నది. హెబ్రీ పత్రికలో సంపూర్ణత, శ్రమలతో ముడిపిడి యున్నది (5:8, 9 చూడుము). క్రీస్తు తాననుభవించిన శ్రమల ద్వారా సంపూర్ణుడుగా చేయబడినాడు. అనగా, సాధింపబడాల్సి యుండిన కార్యభారము నిమిత్తము ఆయన "చాలినవాడుగా" లేక "సంపూర్ణంగా సార్థకమైనవాడుగా" చేయబడినాడని అర్థం.[24] మానవ దృష్ట్యా చెప్పుకున్నట్లయితే, మనకున్న శారీరక బలహీనతలు యేసు కూడా కలిగియుండెను; ఆయన కూడ మన వలెనే వర్ధిల్లవలసి యుండినది (లూకా 2:52). మానవుల పాపముల నిమిత్తము దేవుని యెదుట ప్రాయశ్చిత్తమును అర్పించుటలో సార్థకమైనవాడై యుండుటకు, మానవుల అవసరతలను మరియు సమస్యలను యాజకుడు క్షుణ్ణంగా అర్థంచేసికొనవలసి యుండింది. మన పాపముల ప్రాయశ్చిత్తము కొరకై మరణించడానికి యేసు తనను తాను అప్పగించుకున్నాడు; పాపములను క్షమించుటలో దేవుడు న్యాయవంతుడై యుండునట్లు యేసు ఈ పని చేసాడు (రోమీయులకు 3:23–26).[25]

ఆయన కోరుచుండిన న్యాయమును నెరవేర్చుట దైవిక పక్షంలో దేవుని ప్రణాళికయై యుండింది, కాని మానవ పక్షమును కూడ యేసు క్షుణ్ణంగా తెలిసికొనవలసి యుండింది (2:17, 18). రక్షకుడు శ్రమలు లేకుండా సంపూర్ణుడై యుండలేకపోయాడని 10వ వచనం ఘోషిస్తుండగా, ఆయన నరావతారి కాకుండా మనకు రక్షకుడైయుండుట అసాధ్యమైనదై యుండేదే అని తరువాతి వచనం తెలియజేస్తుంది. ఆయన మనతో కూడ శ్రమలలో సంపూర్తిగా గుర్తింపబడినాడు గనుక ఇప్పుడు ఆయన మన పట్ల సహానుభూతిని ప్రదర్శింపగలుగుచున్నాడు.

**వచనములు 11–12.** ప్రజలకు యాజకుడుగా పరిచర్య చేయువాడు ప్రజలను అర్థం చేసికోడానికి ప్రజలలో ఒకడై యుండాల్సిన అవసరముండింది. NASBలో **అందురు ఒక్క తండ్రి నుండి** అనియు, NIVలో "ఒకే కుటుంబమునకు చెందినవారై యున్నారు" అనియు NEBలో "అందరు ఒకే కూటమికి చెందినవారు" అయు వ్రాయబడి యున్నది.[26] ధర్మశాస్త్రము ప్రకారము కడిగివేయుట ద్వారా శుద్ధీకరించినవాడు ప్రజల పక్షాన పనులు

చేసాడు, మరియు ఆయన వారిలో ఒకడై యుండెను. **పరిశుద్ధపరచువాడు** నిస్సందేహంగా క్రీస్తే అని ఈ వాక్యభాగము సూచించుచున్నది. ఆయన అపొస్తలులను సత్యము ద్వారా పరిశుద్ధపరచవలెనని యేసు తన తండ్రికి ప్రార్థించినప్పటికిని, ఇదొక వాస్తవమై యున్నది (యోహాను 17:17). పాత నిబంధన ప్రకారం, ఆయన ఏర్పరచుకొనిన ప్రజలను పరిశుద్ధపరచాడు దేవుడే (నిర్గమకాండము 31:13; లేవీయకాండము 20:8; 22:32; యెహెజ్కేలు 37:28). ఇచ్చట, ఉద్ఘాటన క్రీస్తుపై ఉన్నది ఎందుకనగా మనము ఆయన రక్తము చేత పరిశుద్ధపరచబడుదుము (హెబ్రీయులకు 10:29 చూడుము). యేసు తండ్రియందు నమ్మకముంచాడు (వ 13).

"పరిశుద్ధపరచుట" (*hagiazō*) అనే పదం క్రొత్త నిబంధనలో రెండు తాత్పర్యములతో ప్రయోగింపబడింది: "శుభ్రము చేయుటకు, శుద్ధిచేయుటకు, లేదా పరిశుద్ధం చేయుటకు" మరియు "ప్రతిష్ఠించుటకు లేదా సామాన్యమైనవారిలో నుంచి ఒక పవిత్రమైన ఉపయోగం కోసం ప్రత్యేక పరచుట," "ప్రత్యేకపర్చుట" సర్వసాధారణమైన నిర్వచనమై యున్నది, మరియు దీని ఉత్పత్యర్థం మామూలుగా "భిన్నముగా నుండుట"యై యున్నది. *Hagios* దీని నామవాచక పదమై యుండి, "పరిశుద్ధుడు" అని అర్థమిచ్చుచున్నది. హెబ్రీయులకు 10:10, "యేసు క్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట ద్వారా" మనము పరిశుద్ధపరచబడుటను సూచించుచున్నది. ఆయన మరణమునుబట్టి మనము దేవుని ఆరాధించుటకును ఆయనను సేవించుటకును ప్రత్యేకింపబడి యున్నాము. దేవుని యొక్క "పరిశుద్ధ" జనమై యుండుట వలన, మనము ఒకానొక దినాన ఆయన మహిమలోనికి ప్రవేశిస్తాము.

"పరిశుద్ధపరచబడుట," లేక "ప్రత్యేకింపబడుట" అనగా మనము క్రీస్తునకు వలె ఉంటూ, మహిమలో ప్రవేశించడానికి ఆయన చూపిన మాదిరిని అనుసరించువారమై యుండుట అని అర్థం. బ్రూస్ ఇలా చెప్పుచున్నాడు, "పరిశుద్ధపరచబడుట అనగా మహిమ ఆరంభమయ్యిందన్నమాట, మరియు మహిమ అనగా పరిశుద్ధపరచబడుట పరిపూర్ణము చేయబడిందన్నమాట."[27] సాధ్యమైన ప్రతి విధానంలో, మనము క్రీస్తుతో కూడ, మన వలెనే మరణమును ఎదుర్కోడానికి, మన స్వభావములో పాలివాడై యుండుటకు తననుతాను అప్పగించుకొనినవానితో **ఒక్కటై** యుండవలెను. పరిశుద్ధపరచబడినవారు మరియు పరిశుద్ధపరచువాడు "సమిష్టి మానవత్వమును పంచుకొందురని" భావానువాద విధానంలో అనువదింపబడిన ఫిలిప్స్ బైబిల్‌లో వ్రాయబడి యున్నది. డొసెటిక్ దృక్పథమును (అనగా, క్రీస్తు దేహం మానవ దేహం కాదు, అది దివ్యపదార్థమయం లేక, యేసు మానవుడై యున్నట్టుగా అగుపించాడని వాదించే పాషండవాద సంబంధమైన దృక్పథమును; 14వ వచనముపై గల చర్చను చూడుము), ఈ వాంగ్మూలము మించి మరేదియును ప్రతివాదం చేత పడగొట్టలేకపోయింది.

పరిశుద్ధపరచు లేక, "బలపరచు" మరియు "పరిశుద్ధపరచబడిన వారందరిలో స్వాస్థ్యమును సమకూర్చు" (అపొస్తలుల కార్యములు 20:32) వాక్యము ఇవ్వబడుటలో తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ సహకరించారు. 11వ వచనంలోని "పరిశుద్ధపరచబడిన" అనే పదం వర్తమానకాల అసమాపక క్రియగా నున్నది, యేసు ఈ కార్యమును ఎల్లప్పుడు చేయుచునే యున్నాడని అది సూచించుచున్నది.

ఆయన మనకు సమీపముగా ఉంటూ మనతో ఏకమై యుండుటనుబట్టి, క్రీస్తు **మనలను సహోదరులని పిలుచుటకు సిగ్గుపడుటలేదు**. మనము సంఘములోని సభ్యులతో ఒకరికొకరము మరియు మన ప్రభువైన క్రీస్తునకు సహోదరులమై (ఈ పదములో, "సహోదరీలు" కూడ ఉన్నారు) యున్నాము (మత్తయి 12:50; రోమీయులకు 8:29; హెబ్రీయులకు 2:17). సంఘములో భాగమై యుండుట వలన, మనము క్రీస్తు భాగమై యుంటున్నాము. క్రైస్తవులమైనందునుబట్టి మనము క్రీస్తుకు ప్రతినిధులమై యుంటుండగా, అలంకారయుక్తంగా మనము ఈ నాటి లోకమునకు క్రీస్తు అవుతున్నాము. అతడు క్రీస్తును హింసించుచుండెనని పౌలుకు క్రీస్తు ఎందుకు చెప్పాడో స్పష్టం చేయడానికి ఇది తోడ్పడుతుంది (అపొస్తలుల కార్యములు 9:4). భార్యాభర్తల సన్నిహిత, స్నేహపూర్వక సంబంధం క్రీస్తు మరియు ఆయన సంఘము మధ్య గల సంబంధమునకు ఒక నమూనాయై యున్నది (ఎఫెస్సీయులకు 5:22–30). వారు ఏకము కావలెను – ఒక్క కుటుంబము మరియు ఒక్క స్వభావము – అనేది క్రీస్తు యెడల మరియు ఆయన "పిల్లల" యెడల దేవుని చిత్తమై యుండినందు వలన, క్రీస్తు మరణించుటకు సహితం తనను తాను అప్పగించుకొనాల్సి వచ్చింది. కాబట్టి, మనము "సహోదరుడైన క్రీస్తు" గూర్చి తగిన రీతిగా చెప్పుకొనవచ్చు, అయితే ఈ విషయం క్రొత్త నిబంధనలో ఎక్కడను వ్యక్తము చేయబడలేదు. ఇంతగా పరిశుద్ధుడును, పవిత్రుడునై యున్నవాడు మనల గూర్చి సిగ్గుపడుటకు సకల హక్కులు కలిగియున్నాడు, కాని ఆయన సిగ్గుపడుట లేదు. తన సహోదరుని ప్రేమించువాడు, వానిలోని లోటుపాట్లు లేదా సమస్యలతో నిమిత్తము లేకుండా, వాని గూర్చి ఎన్నడును సిగ్గుపడడు.

ఈ వచనాల్లో కీర్తనలు 22:22లోని మాటలు ఉల్లేఖించి చెప్పబడి యున్నవి, క్రీస్తు తన సంఘానికి ఎంత సన్నిహితముగా ఉన్నాడో అవి తెలియజేయుచున్నవి. హెబ్రీ పత్రిక వ్రాయబడిన నాటికి, ప్రతి క్రైస్తవుడు – నిశ్చయంగా ప్రతి హెబ్రీ క్రైస్తవుడు – కీర్తన 22 మెస్సీయకు సంబంధించినదను విషయాన్ని బాగుగా ఎరిగి యుంటాడు ఎందుకనగా యేసు సిలువ మీద ఈ కీర్తనలోని మాటలు ఉల్లేఖించ పలికాడు. కీర్తనలు 22:1, మత్తయి 27:46లోను మరియు మార్కు 15:34లోను ఉల్లేఖింపబడింది. కీర్తనలు 22:1, 8, 15, 16 మరియు 18 క్రొత్త నిబంధనలో ఉల్లేఖింపబడినవి. కీర్తనలలో ఈ మాటలు పలుకుచున్నవాడు క్రీస్తే, ఆయన దావీదు ద్వారా పరిశుద్ధాత్మ రూపిగా పలికాడు (1 పేతురు 1:10–11 చూడుము). ఏది ఏమైనా, కీర్తనలోని కొన్ని విషయాలు, దావీదునకే వర్తిస్తున్నాయి. ఉదాహరణ "నేను నరుడను కాను, నేను పురుగును" (కీర్తన 22:6) అనే వాంగ్మూలము, యేసునకు వర్తించదు. వారు ప్రవచనమును నెరవేర్చుచుండిరనే విషయాన్ని ఎరుగకుండానే, సిలువ చుట్టూర నిలుచుండి యేసును అవహేళన చేయుచుండినవారు కీర్తనలు 22:8లో గల ఆలోచనను పలికారు: "యెహోవా మీద నీ భారము మోపుము; ఆయన వానిని విడిచిపించునేమో; వాడు ఆయనకు ఇష్టుడు గదా, ఆయన వానిని తప్పించునేమో" (మత్తయి 27:43 చూడుము). సామాన్యంగా, కీర్తనలు 22:13–18లోని మాటలు దావీదు కంటె ఎక్కువగా యేసునకే వర్తించినవి.[28]

క్రీస్తు, సమాజము మధ్య దేవుని **నామమును గానము చేస్తూ, స్తుతించుచున్నట్టు** సోదాహరణంగా చిత్రీకరింపబడింది. "సమాజము" అని అనువదింపబడిన పదము

“సంఘము” – *ekklēsia* – అయియున్నది. ఈ మాటలు, “యేసు, సంఘము మధ్య ఎప్పుడు గానం చేసాడు?” అనే ప్రశ్నను లేవదీయుచున్నవి (వచనములు 11–12). యేసు గానం చేసిన ఉదాహరనము మనకు ఒక్కటే ఉన్నది (మత్తయి 26:30), అయితే ఆయన సమాజమందిరములలో జరుగుచుండిన ఆరాధనల సమయంలో తరచుగా గానంచేసి యుంటాడు. అయినా, యేసు తన సహోదరులతో కూడ గానం చేస్తూనే వుంటాడనేది, ఇచ్చటి అర్థమై యున్నది. “సంఘము మధ్య” (KJV) అనే అనువాదం ఈ మాటలకు సరైనదై యుంటుంది, యేసు, నేడు మనతో కూడా గానంచేస్తున్నాడనే అంతర్భావమును అది తెలుపుచున్నది.[29] ఆయన సహోదరులమై యున్న మనము, మన ఆరాధనల సమయాల్లో గానం చేస్తూవుండగా, ఆయన తన ఆత్మలో గానం చేస్తూ వుంటాడు (మత్తయి 18:20; 28:20).

“సమాజము” అనే పదం ఆయన సహోదరుల సమావేశమును సూచించుచున్నది, కాని ఈ పదమునకు మొదటి శతాబ్దములో సమిష్టి లౌకిక అర్థమును కూడ ఉండింది (అపొస్తలుల కార్యములు 19:41 చూడుము). యేసు తన అపొస్తలుల సమావేశముతో కూడ ఉండిన విషయాన్ని మత్తయి 26:30లో చూడగలము, కాని అప్పటికి అది ఆయన తన స్వరక్తమిచ్చి కొనగోలుచేయనైయుండిన సంఘము కాదు (అపొస్తలుల కార్యములు 20:28; ASV). ఏది ఏమైనా, హెబ్రీ పత్రిక వ్రాయబడే నాటికి, *ekklēsia* అనే మాట వెంటనే యేసు క్రీస్తు సంఘమును గుర్తుచేసింది.

యేసు తన సహోదరులతో కూడ గానము చేయడం ఆయన వర్తమాన కాలంలో క్రైస్తవులతో కూడ కలిసి గానం చేసే విషయాన్ని ఆత్మ సంబంధమైన రీతిలో సూచించాల్సి వున్నది. ఆయన ఈ రోజుల్లో మనతో కూడ రాజ్యములోని ప్రభు భోజనములో పాల్గొనుటతో ఈ వాస్తవము పోల్చబడవచ్చు (మత్తయి 26:29).

**వచనము 13. నే నాయనను నమ్ముకొని యుందును**, LXX అనువాదములోని యెషయా 8:17 మరియు 2 సమూయేలు 22:3లో నుంచి తీసికొనబడిన ఒక ఉల్లేఖనమై యున్నది (కీర్తనలు 18:2 కూడ చూడుము). యెషయా 8:17, 18 తరచుగా క్రీస్తుకు “అభ్యంతరము కలిగించు బండగా” అన్వయింపబడింది (యెషయా 8:14).[30] ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు, యెషయా ఉండినట్టుగానే, యేసు సంపూర్ణ మానవుడై యుండెను, కాబట్టి ఆయన దేవుని యందు నమ్మకముంచాల్సి వుండిందని ఇది సూచింపవచ్చు. ఏది ఏమైనా, “నేను దేవుని కుమారుడనని” యేసు చెప్పుచున్నాడని జనసమూహాము ఉల్లేఖించి చెప్పిన సందర్భంలో అది మత్తయి 27:43లో వ్యంగ్యంగా వాడబడింది. అయినా, ఇది మన ప్రభువు హృదయాంతరాళములో నుంచి వెలికి వచ్చిన, సిలువ మీది యాథార్థమైన వ్యక్తీకరణమై యుండింది. శరీరధారియై యున్నప్పుడు, “పూర్తిగా దేవుని మీదనే ఆధారపడుచూ, దాని పరిమితులలో జీవించుట” ఆయనకు అవసరమై యుండింది, గనుక ఆయన ఏర్పాటుచేసిన దేవుని ప్రజలతో కూడిన నూతన సమాజము కూడ ఇలాగే చేయాల్సి వున్నది.[31]

యేసు తన తండ్రి యందు సంపూర్న నమ్మకం కలిగియుండెననే విషయం, దావీదు మాటల్లో, కీర్తనలు 16:8–11లో వ్యక్తంచేయబడి యున్నది: “సదాకాలము యెహోవా యందు నా గురి నిలుపుచున్నాను; ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను

కదల్చబడను ..." పెంతెకొస్తు దినాన పేతురు చేసిన ప్రసంగంలో, అపొస్తలుల కార్యములు 2:25-28లో, ఈ వాక్యభాగము ఉల్లేఖించి చెప్పబడి యున్నది. ఈ నమ్మకము యేసు తన ఆత్మను తండ్రియైన దేవునికి అప్పగించుకొనిన సందర్భములో సిలువ మీద నిండుగా, మెండుగా ప్రదర్శింపబడింది (లూకా 23:46). క్రీస్తు యొక్క వినయము మరొక పర్యాయం నొక్కిచెప్పబడుచున్నది.

యెషయా 8:18ని ఉల్లేఖించి చెప్పుచూ, **ఇదిగో, నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలును** అని హెబ్రీ పత్రిక రచయిత చెప్పుచున్నాడు. దీనినిబట్టి, ప్రవచనము ద్వంద్వ విధాలుగా వర్తింపజేయబడిన మరొక సందర్భమై యున్నట్లు అగుపిస్తుంది, ఏలయనగా ఇది కచ్చితంగా మొదటిసారి యెషయా పిల్లలను సూచించింది.[32] దావీదు వంశములోని ప్రతి రాజు క్రీస్తు అధికారమునకు ఒక ప్రతినిధిగా ఉండినట్లే, నిజమైన ప్రతి ప్రవక్త క్రీస్తు యొక్క ప్రవచనాత్మక అధికారమునకు ప్రతినిధియై యుంటున్నాడు.

క్రీస్తునకు "కుమారులు" లేదా "పిల్లలు" ఉండినట్టు చెప్పబడుట క్రొత్త నిబంధనలో హెబ్రీ పత్రికకు వింతైన విషయంగా ఉన్నది. శ్రమనొందు సేవకునికి ఒక "తరము" అంటూ ఉండదని యెషయా 53 చెప్పుచున్నది (వ 8), అట్లయినను ప్రవక్త, "అతడు ... అతని సంతానము చూచును" అని చెప్పుచున్నాడు (వ 10). క్రీస్తు తన సంతానమును ఆయన మరణించి, పునరుత్థానుడై, ఆరోహణమైన నాటి నుంచి సంఘమునందు చూసాడు. "కుమారులు" లేదా "సంతానము" అయినవారు క్రీస్తుతో కూడ దేవుని యందు నమ్మకముంచవలెను. ఆయన తండ్రి యొద్ద పరలోకంలో మన మధ్యవర్తిగా ఉంటున్నాడు (హెబ్రీయులకు 7:25), గనుక మనము ఈ లోకంలో ఆయనకు ప్రతినిధులమై యున్నాము.

పాత నిబంధనలో నుంచి తీసికొనబడిన ఉల్లేఖనములు హెబ్రీ పత్రికలో ప్రయోగింపబడిన విధానం, వాటి అసలు సందర్భంలో నుంచి వాటిని అది తొలగించదు, ఏలయనగా లేఖనములలోని అతి గొప్పదైన సందర్భముతో అవి సంపూర్ణ సామరస్యంగలవై యున్నవి. హెబ్రీ క్రైస్తవులకు వ్రాయుచుండినప్పుడు కార్యసార్థకమైనవాడై యుండాలని మొదలు పెట్టుటకు సహితం, అతని యూదు సహోదరులు అంగీకరించు విధంగా, రచయిత లేఖనములను అతి జాగ్రత్తతో వాడవలసి వచ్చింది. "క్రొత్త నిబంధనలో గల ప్రధాన పాత నిబంధన ఉల్లేఖనములు అక్కడక్కడ, వేరు వేరుగా నున్న నిదర్శన మూలపాఠములు కావు, కాని వాటి ధ్వనింపునుబట్టి అవి వాటి సందర్భములను వాటితోనే ఉంచుకొనుచున్నవనే సి. హెచ్. డాడ్ యొక్క నిర్దిష్ట సంగ్రహ రచనకు అదొక మంచి ఉదాహరణమై యున్నదని" ఈ లేఖనములలోని మొదటి దాని సందర్భంలో. బ్రూస్ ఘోషించాడు.[33]

మనలో ఒకనిగా జీవించునట్లును, మనకు బదులుగా మరణమును రుచిచూడటానికిని తనను తాను తగ్గించుకొనుట ద్వారా, మనము దేవుని దత్తపుత్రులము మరియు వారసులమై యుండుటను క్రీస్తు సాధ్యం చేసాడు. మరణమును జయించుట ద్వారా, ఆయన నిత్య జీవము మనకు అత్యంత చేరువగునట్లు చేసాడు. మనము క్రైస్తవులమైనప్పుడు, మనము క్రీస్తు యొక్క సహోదరులముగాను, ఆయన సంఘములో పరిశుద్ధపరచబడిన సభ్యులముగాను చేయబడితిమి. మన కొరకు తన ప్రానమును సహితం బలియాగం చేయడానికి ఇష్టపడుచుండినవాని కోసం జీవించవలెననియు, తండ్రి యందు పూర్తి నమ్మకముంచుటలో

ఆయన ప్రదర్శించిన మాదిరిని అనుసరించవలెననియు మనము నిర్ధరించుకుందాము.

క్రీస్తు, శ్రమనొందువాడు హెచ్చింపబడుట (2:14–18)

**2:14–16**

**[14–15]కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను. [16]ఏలయనగా ఆయన ఎంతమాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు.**

యేసుకు సంబంధించినంత వరకు లేవదీయబడగల గొప్ప ప్రశ్నలలో ఒకటి ఏమనగా: "యేసు ఎందుకు మానవుడయ్యాడు?" ఈ ప్రశ్నకు, 2:14–18లో హృదయానికి అమితమైన ఆనందానుభూతిని కలిగించు మూడు ప్రదాన సమాధానలున్నాయి.

**వచనములు 14–15.** క్రీస్తు మరియు ఆయన **పిల్లలు** ఒక్క కుటుంబమై, ఒక్క స్వభావమును పంచుకొనుచున్నవారు కావలెననేది దేవుని చిత్తమై యుండినందు వలన, క్రీస్తు మానవ జీవితాన్ని, మరణమగునంత వరకు సహితం అనుభవించాల్సిన అవసరం ఏర్పడింది. ఆయన సంపూర్తిగా మానవులమైన మనవలెనే ఉండుటకు మానవ స్వభావం ధరించాడు. **పాలివాడాయెను** (పాలివాడగుట), *koinōnia* అనే పదం నుంచి పుట్టుచున్నది, ఇది "సహవాసము"ను సూచించు సామాన్య గ్రీకు పదమై యున్నది.

"పిల్లలు రక్తమాంసములు కలిగియున్నారు, గనుక ఆయన కూడ వారి మానవత్వంలో పాలివాడాయెనని" NIVలో వ్రాయబడి యున్నది. "కలిగియున్నారు" మరియు "పాలివాడాయెను" అనే రెండు క్రియా పదములు రెండు వెవ్వేరు ఉద్ఘాటనలను ప్రతిబింబించుచున్నవి. మొదటిది, "వారి జాతి/వంశం నిలిచియున్నంత కాలము మనుష్యుల మధ్య ఎప్పుడైనాగాని పంచుకొనబడిన సామాన్య స్వభావమును గుర్తించుచున్నది," మరియు రెండవది "మానవత్వము స్వచ్ఛందంగా అంగీకరింపబడిన విషయమును" వ్యక్తము చేయుచున్నది.[34] డొసెటిజమ్, ఒక ఆది "క్రైస్తవ" విమతబోధ, యేసు మానవుడై యున్నట్టు మాత్రమే *అగుపించాడు,* కాని నిజముగా రక్తమాంసములను పంచుకొనలేదని బోధించినది. "Docetism" అనే మాట, *dokēo* అనే గ్రీకు పదము నుంచి పుట్టుచున్నది, "అగుపించుట" అనేది దీని అర్థమై యున్నది. యేసు ఎదుర్కొన్న శోధనలు వాస్తవమైనవని చూపిస్తూ, పై దృక్పథాన్ని హెబ్రీ పత్రిక ఎల్లప్పుడూ దాని ప్రతివాదంతో పడగొట్టుచున్నది (4:14–16; 5:8).

**మరణము యొక్క బలము** అనేదేమిటో మనకు తెలియకపోవచ్చు, కాని మరణము మానవులను దేవుని నుంచి వేరుచేస్తుందనేది మాత్రం మనకు తెలియును. సాతాను పాపమును పురికొల్పాడు, పాపము వలన ఫలితం, మరణం (రోమీయులకు 6:23; ఎఫెస్సీయులకు 2:1). పాపము చేసినప్పుడు మనము ఆత్మ సంబంధంగా మరణిస్తాము, కాని ఈ వచనము సందర్భంలో మరణమనేది భౌతికమైనదని అర్థమగుచున్నది. సాతాను, అంధకారము మరియు మరణము యొక్క ప్రదేశమునకు రాజై యున్నాడు

(కొలొస్సయులకు 1:13, 14 చూడుము). యేసు పునఃరుత్థానము ద్వారా సాతాను పరాజయం పాలయ్యాడు, ఈ విషయం ఈ పత్రికలోని ముగింపు స్తుతిగీతములో మాత్రమే పేర్కొనబడింది (13:20), అయితే దాని ధ్వనింపు 6:1, 2లో కలదు.

సాతాను శక్తిని సర్వనాశనము చేయవలెనను ఉద్దేశంతోనే "ఆ వాక్యము శరీరధారియాయెను" (యోహాను 1:14). **నశింపజేయుటకు** అని అనువదింపబడిన మాట, *katargeō*, KJV అనువాదము "నాశనము చేయు" అని సూచించుచున్నట్టు, సమూలంగా నిర్మూలించుట అని అర్థమీయదు. విశేషంగా, అది "నిరుపయోగం చేయుట" లేదా "శూన్యము చేయుట" అని అర్థం. సాతాను శక్తిని గూర్చి చెప్పుచూ యోహాను ఇదే విషయాన్ని పేర్కొన్నాడు. "... అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెనని" 1 యోహాను 3:8 చెప్పుచున్నది. యేసు మాత్రమే పరిపూర్ణుడుగా జీవించాడు గనుక తద్వారా సాతాను ఉద్దేశాన్ని సర్వనాశనం చేసాడు. ఆయన తన జీవితము యొక్క శక్తి చేతను మరియు దేవుని వాక్యము ద్వారాను సాతానును బంధించాడు (మత్తయి 4:1-11) ఆయన దయ్యములను వెళ్లగొట్టక మునుపు సాతానును బంధించాల్సి యుండింది (మత్తయి 12:22-29). సాతాను కడపటి సారిగా కూలద్రోయబడుట కూడ బంధింపబడుటగా చిత్రీకరింపబడింది. ప్రకటన 20:7-10 వాని కడపటి పరాజయంగా అగుపిస్తుంది ఎందుకనగా అప్పుడు వాడు "అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడును."

యేసు మరణమును జయించడానికి తనను తానే మరణమునకు అప్పగించుకొనడమనేది గొప్ప విరుద్ధోక్తియై యున్నది.[35] క్రీస్తునందుండుట ద్వారా మాత్రమే మనకు సాతాను, మరణము, మరియు సమాధిపై విజయం లభిస్తుంది (1 కొరింథీయులకు 15:55-58).

**మరణభయము** బలముగలదై యున్నది. అందునుబట్టి, చేయవలెనని వారిని ఏదైనను బలవంతం చేయని అనేక పనులను మనుష్యులు చేయుచున్నారు. గొప్ప విశ్వాసంతో కూడిన ధైర్యంగల కొందరు అగౌరవమునకు ముందు మరణమును అంగీకరిస్తారు, కాని అనేకులపై దాని బలప్రయోగం చేయడానికి "మరణ భయము" శక్తిమంతమైన ఒక సాధనమై యున్నది. మన కోసం క్రీస్తు దీనిని తొలగించినట్లయితే, మరణ భయము లేదా బెదిరింపు ఆధారంగా మనము దుష్టక్రియలు చేయునట్లు మనలను బలవంతంగా భయపెట్టుటలో ఏ ఒక్కరైనను విజయవంతులు కాజాలరు.

**విడిపించుట,** *apallaxēi* అయియున్నది, లూకా చేత మాత్రమే ఈ పదం మరొక చోట ప్రయోగింపబడింది. ఈ పదము లూకా 12:58లో "తప్పించుకొనుట" అనియు అపొస్తలుల కార్యములు 19:12లో "విడిచెను" అనియు అనువదింపబడింది. ఈ పదమునకు "ప్రాయశ్చిత్తము ద్వారా పాపము నుండి విడిపించుట" అని అర్థం. ఒకని విశ్వాసము మరణము యొక్క భయభీతులను జయించడానికి చాలినంత బలముగలదై యున్నట్లయితే, అది వానికి రక్షణార్థమైన విశ్వాసమును గూర్చిన గొప్ప అభయమును సమకూర్చును. మరణ ప్రవాహము లోనికి క్రీస్తునందలి ఐక్యతతో వచ్చువాడు, మరణమునకు భయపడాల్సిన పనిలేదు. నిజముగా మరణము యిక ఉండదు: "వారు ... దేవదూత సమానులును దేవుని కుమారులునై యుందురు గనుక వారికను చావనేరరు" (లూకా 20:36). మార్టిన్ లూథర్ ఇలా సెలవిచ్చాడు, "మరణమునకు భయపడువాడు లేదా మరణించడానికి ఇష్టపడనివాడు

చాలినంత గట్టి క్రైస్తవుడు కాడు. ఇటువంటివారికి పునరుత్థానములో చాలినంత విశ్వాసము లేదు, గనుక వారు రాబోవు జీవితము కంటె ఇప్పటి జీవితాన్నే: ఎక్కువగా ప్రేమిస్తారు."[36]

ఆయను జీవించియుండిన రోజుల్లో క్రైస్తవుల అంత్య క్రియల సందర్భంలో ప్రజలు బహిరంగంగా గోలపెట్టే విధంగా విలపించుచుండిన విధానాన్ని క్రిసొస్తమ్ విమర్శించాడు:

> ప్రజలు బహిరంగ స్థలలో చేయుచుండు రోదనలు, ఈ జీవితమును చాలించి వెళ్లిపోయినవారి గూర్చిన మూలుగులు, గందరగోళమును సృష్టించే అరుపులు మరియు అనుచితమైన ప్రవర్తనలన్నింటిని నేను చూచినప్పుడు, దీనంతటిని గమనించుచుండు అన్యమతారాధికులు మరియు యూదులు మరియు విమతబోధకుల ముందు నేను సిగ్గుపడుదును, మరియు నిజముగా ఈ హేతువునుబట్టి మనలను నీచముగా ఎంచుచూ పరిహాసంగా నవ్వే వారందరి ముందు నేను సిగ్గుపడుదును.... మీరందరు కూడ మీ విషయంలో ఎటువంటి రోదనయైనను లేకుండా మీరు ఈ లోకమునువిడిచి వెళ్లునట్లు దేవుడు తన అనుగ్రహమును మీకనుగ్రహించునుగాక![37]

ప్రియులు మరణించిన సందర్భంలో ఓదార్చబడలేనంతగా విలపించుచుండు విన్యాసం అవిశ్వాసులను సృష్టించిందని క్రిసొస్తమ్ నమ్మాడు.

సకల మానవులు మరణమునకు భయపడునట్లు దేవుడు ప్రణాళిక వేసిన రెండు కారణములను Albert Barnes ప్రతిపాదించాడు. మొదటిది, మరణమును గూర్చిన భయంచేత ప్రజలు, వారు అందు నిమిత్తం తమ్మునుతాము సిద్ధం చేసికొనునట్లు అది చేస్తుంది. మనకు మరణమును గూర్చిన చింతయే లేనట్లయితే, అందుకు అవసరమైన సిద్ధపాటును మనము నిర్లక్ష్యంచేస్తాము. రెండవది, ప్రజలు తమ్మును తాము హత్యగావించుకొనుటను భయం ఆటంకపరుస్తుంది. మరణించడానికి భయపడనివారు తమ సొంత ప్రాణాలను నశింపజేసుకొనుటకు క్రుంగుదల వారిని ప్రేరేపించవచ్చు.[38] స్వామిద్రోహులు మరియు అవిధేయులకుండు భయమునుబట్టి "రెండవ మరణము" ఉంటుంది (ప్రకటన 20:14, 15; 21:8).

క్రైస్తవుడు మరణమునకు భయపడకుండునట్లు బలమైన విశ్వాసం వానికి ఎలా సహాయం చేస్తుంది? మొదటిగా, పరలోకమందలి నిత్య నివాసమును గూర్చి అభయమిస్తుంది (2 కొరింథీయులకు 5:1). రెండవది, మరణపు ముల్లును తుంచేస్తుంది (1 కొరింథీయులకు 15:54, 55). మూడవది, ఇహలోక మందలి జీవితము కంటె "మరి మేలైనదైయున్న" నిత్యత్వమందలి నమ్మకమును అది సమకూర్చుతుంది (ఫిలిప్పీయులకు 1:22, 23).

పాత నిబంధన ప్రకారం జీవించుచుండిన యూదులు తమ జీవితంలో మరణమును గూర్చిన భయం నుంచి ఎన్నడును తప్పించుకోలేదు. *The Midrash*లో ఈ మాటలున్నాయి: "మరణం మానవున్ని ఈ జీవితంలో ఎన్నడూ సంతోషంగా జీవింపనీయదు."[39] "మరణమంటే భయములేని ఏ మానవుడును ఒక యాథార్థమైన బానిసయై యుండనేరడని" గ్రీకు నాటక రచయితయైన Euripides (c. 485-406 B.C.) రచించాడు.[40] తన పునఃరుత్థానము ద్వారా, యేసు సకల మానవులను ఇటువంటి బానిసత్వము నుంచి విడిపించాడు. ఆయన సమాధిలో నుంచి లేపబడినాడు గనుక, మనము కూడ లేపబడుదుమని మనము తెలిసికొనుచున్నాము!

**వచనము 16. ఆయన ఎంతమాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనడు**

అనే మాటలు "ఆయన దేవదూతల చెయ్యి పట్టుకొనడనే" అక్షరార్థము నిచ్చుచున్నవి. ఈ పదము హెబ్రీయులకు 8:9లో ప్రయోగింపబడిన అదే క్రియాపదమై యున్నది, అచ్చట దేవుడు, "ఐగుప్తు దేశములో నుండి వీరి [ఇశ్రాయేలీయుల] పితరులను వెలుపలికి రప్పించుటకై వారిని చెయ్యి పట్టుకొనిన" అని వ్రాయబడియున్నది. ఆయన సహాయం చేయవలెననే దృష్టికోణంతో "చెయ్యి పట్టుకుంటాడు." ఈ విషయం గూర్చి Richard Francis Weymouth తన అనువాదంలో సరైన అభిప్రాయాన్ని తెలిపాడు: "నిశ్చయముగా ఆయన దేవదూతలకు సహాయం చేయనిమిత్తం వారికి నిరంతరం తన చేతిని అందించడంలేదు, కాని ఆయన అబ్రాహాము వంశస్థులకే తన సహాయకరమును అందిస్తున్నాడు." యేసు దేనిని "పట్టుకున్నాడు"? ఆయన మానవులమైన మన "స్వభావమును పట్టుకొని, దానిని తమ సొంతం చేసుకున్నాడు"; ఈ కారణాన్నిబట్టి, క్రీస్తు నరావతారియైన విషయంలో Philip Edgcumbe Hughes దీనిని ఒక బలమైన మూల పాఠంగా పరిగణించాడు.[41]

మానవులకు, **అబ్రాహాము సంతానమని** పిలువబడుచున్నవారికి సహాయకరముగా ఉండునట్లు యేసు ఒక మానవుడుగా జీవించాడు. ఈ మాటలు యూదులను మాత్రమే కాదు, కాని విశ్వాసము చేత దేవుని పిల్లలగువారందరిని సూచించుచున్నది. పాత నిబంధన క్రింద నుండిన విశ్వాసులు "మనము లేకుండ" సంపూర్ణులుగా చేయబడలేదు (11:40). ఈ భావము పౌలు ఆలోచనలలో సహితం కనబడుచున్నది, ఏలయనగా గలతీయులకు 3:7, 26–29లో, "విశ్వాస సంబంధులు" "అబ్రాహాము కుమారులని" పిలువబడ్డారు. "విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నవారు" "క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినవారనేది" పౌలు చేత నొక్కివక్కాణింపబడుచున్న ప్రధాన సత్యమై యున్నది (గలతీయులకు 3:26, 27). సకల క్రైస్తవులు విశ్వాసులకు తండ్రియైనవాని – అబ్రాహాము – ఆత్మ సంబంధమైన వంశస్థులై యున్నారు.

13:1, 2లో దేవదూతలు మరొక పర్యాయం ప్రస్తావింపబడినప్పటికిని, దేవదూతలు క్రీస్తు కంటె తక్కువైనవారనియు, దేవదూతల ద్వారా లభించు ఆశీర్వాదములు సహితం క్రీస్తునందున్నవారికి అనుగ్రహింపబడు దీవెనల కంటె తక్కువైనవనియు చెప్పబడుచున్న చర్చకు సంబంధించినంత వరకు 16వ వచనం చివరి వచనమై యున్నది. క్రీస్తు మానవ స్వభావమును ధరించుకున్నాడని పునఃరుక్తం చేయడానికి కాదు, కాని ఆయన ఈ పని చేయడంలో గల ఒక హేతువును తెలియజెప్పడానికే ఇది రూపొందించబడింది. ఆయన దేవదూతలకు సహాయం చేయాలని ఆందోళన చెందలేదు, సరికదా వారిని విమోచించడానికి సహితం ఆయన రాలేదు, కాని మానవులమైన మనకు సహాయం చేయడానికే వచ్చాడు. దేవదూతలు పరలోకమందలి సమస్త సానుకూలములు కలిగియున్నందు వలన, దేవదూతలకు ఆయన సహాయం అక్కర్లేదని మనము అనుకొనవచ్చు. ఏది ఏమైనా, వారు పాపము చేసినట్లయితే, ఆయన వారికిచ్చే సహాయం కంటె ఎక్కువ సహాయమే వారికి అవసరమవుతుంది (2 పేతురు 2:4). పాపము చేసిన దేవదూతలు, వారు ఏమి చేయుచుండిరో పూర్తిగా ఎరిగినవారై యుండి చేసియుచుండవచ్చు, అయితే మానవుడు మోసం చేయబడ్డాడు. ఈ కారణమునుబటియే, మానవుడైన విశ్వాసికి క్షమాపణా నిరీక్షణ సమకూర్చబడింది. "ఆయన ఒక దేవదూతయై యుండినట్లయితే, యేసు దేవదూతలకు సహాయం చేసెడివాడే; కాని ఆయన మానవులకు సహాయం చేస్తున్నాడు, కాబట్టి ఆయన

దేవదూతయై యుండడు."[42]

**2:17, 18**

**[17]కావున ప్రజలు పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్నివిషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను. [18]తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయుగలవాడై యున్నాడు.**

**వచనము 17.** క్రీస్తు అబ్రాహాము వంశస్థులకు తోడ్పడునట్లు, **ఆయన తన సహోదరుల [మన] వంటివాడు కావలసి వచ్చెను**. ఆయన **అన్ని విషయములలో** ("ప్రతి విషయంలో"; NRSV) మనవంటి వాడయ్యాడు. ఆయన అన్ని విషయములలో, మన వలెనే, శ్రమనొందెను (4:14, 15). ఆయన అనుభవించిన శోధనల గూర్చి ఒకసారి ఆలోచించండి: దారిద్ర్యమునకు సంబంధించిన శోధనలు, తోటివారి నుంచి ఎదురైన శోధనలు, తన సహోదరులు మరియు తన తల్లి నుంచి ఎదురైన శోధనలు; ఆయన స్నేహితులు సదుద్దేశంతో చేసిన విన్నపములు; సాతాను వలని పరీక్షలు; శారీరకంగా శ్రమనొందుట వలన మరియు దేవుని చేత విడిచిపెట్టబడి నందు వలన కలిగిన శోధనలు, "పోల్చి చూడగా, మనము శోధనలనెడు నల్ల సముద్రము యొక్క ఉపరితలమును మాత్రమే చూసామని అర్థమవుతుంది. కాని యేసు దాని లోతుల్లోకి దూకాడు. ఆయన సమస్తమును ఎరిగినవాడై యున్నాడు. మన జీవితాల్లో గల సాతానును ఆ.న గద్దిస్తాడు."[43] ఆయన శ్రమనొందాడు, గనుక నిజముగా మన యెడల సహానుభూతిని చూపిస్తున్నాడు; ఆయనే పరిపూర్ణుడైన మధ్యవర్తియై యున్నాడు. ఆయన **కనికరమును నమ్మకమునుగల ప్రధాన యాజకుడగు నిమిత్తము** వీటన్నిటిని సహించాడు.

"ప్రధాన యాజకుడు" అనే వ్యక్తీకరణము క్రీస్తునకు లేఖనములలో సూటిగా వర్తింపజేబడినవాటిలో ఇది మొదటిది. యూదు ప్రధాన యాజకత్వము ఈ పత్రిక వ్రాయబడుచుండినప్పటికి యింకా అమలులో ఉండియుండవచ్చు, అందుకే క్రీస్తు వహించిన పాత్ర అతి గొప్పది మరియు ప్రాధాన్యతగలదై యుండుట గూర్చి ప్రస్తావించడానికి అది హేతువయ్యింది. యూదు మతంలో నిరంతరము కొనసాగుచుండిన ఈ మనోరంజకమైన మరియు పెత్తనం కైవశంకాగల ఆకర్షణలు కొందరిని పాత నిబంధనలోనికి దారి మళ్లించియుండవచ్చు.

**ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటయే క్రీస్తు మన ప్రధాన యాజకుడగులో గల సంపూర్తి బృహత్కార్యమై యుండింది.** "పరిహారము" అనగా "సమాధానపరచుట" (KJV) లేదా "ప్రాయశ్చిత్తం చేయు" అని అర్థ (NIV). యూదు ప్రదాన యాజకుడు ఆయన అర్పించిన బల్యర్పణల ద్వారా సాంకేతికపరమైన చర్యలను మాత్రమే నిర్వహించాడు, కాని ఆయన పనులు నిజముగా పాపమును తీసివేయలేకపోయాయి. ఆయన హోదాయైతేనేమి, ఆయన చేయుచుండిన పనులైనతేనేమి ఎక్కువగా శిష్టాచారమునకు సంబంధించినవై యుండినవి, ఉదాహరణ పవిత్ర వస్త్రములు ధరించుట, అహరోనుకు ఉత్తరాధికారియైన యాజకుడై యుండుట, మరియు, మొదటి శతాబ్దములో, జాతీయ స్థాయిలో న్యాయవిచారణ

చేపట్టబడవలసి యుండిన విషయాలలో పాల్గొనుట సహితం ఉండినవి, ఇవన్నీ కూడ క్రీస్తు చేయనైయుండిన అతి గొప్ప కార్యములకు ముందు సూచనలై యుండినవి.

"పరిహారము కలుగజేయుట" అనే మాటలు *hilaskomai* నుంచి అనువదింపబడినవి. వారి దేవతల ఆగ్రహము చల్లార్చబడునట్లు వాటిని సంతోషపర్చబడానికి వారు ప్రయత్నించిన విధానాన్ని – ఇది క్రొత్త నిబంధనకు అన్యమైనదై యుండిన ఆలోచన – వర్ణించడానికి ఈ పదము గ్రీకుల చేత ప్రయోగింపబడింది. నిబంధన మందసము, "కరుణా పీఠము" మీద ఉండిన మూతను సూచించడానికి LXX ఇదే పదమును ఉపయోగించుచున్నది, దీనిపై ప్రాయశ్చిత దినాన పాపపరిహారార్థమైన రక్తము ప్రోక్షింపబడింది (నిర్గమకాండము 25:16–22) దేవుడు తన సొంత పరిశుద్ధత నిమిత్తమైన స్వాధికార అపేక్షను క్రీస్తు మరణం ద్వారా తీర్చుకొనుచుండెను.[44] యేసు శ్రమనొందుటలో గల ఆలోచనను ఫిలిప్స్ బైబిల్‌లోని అనువాదం చక్కగా తెలియజెప్పుచున్నది: "ఏలయనగా శోధనల పేరిట తన సొంత శ్రమల ఫలితంగా ..."

సంవత్సరమునకు ఒక సారి, ప్రజల పాపముల నిమిత్తం ప్రాయశ్చిత్తము చేయుటకై ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించుచుండెను. మొదటి శతాబ్దములో, ప్రాయశ్చిత్త దినము "Yom Kippur" మాత్రమే పరిశుద్ధమైన నామము "Yahweh" ఉచ్చరింపబడిన ఒక సందర్భమై యుండిందని చెప్పబడింది. "Yahweh" యొక్క సరైన ఉచ్ఛారణ పోగొట్టుకొనబడిందంటే అందులో ఆశ్చరమేమీ లేదు! "యెహోవా" అనే పేరు, కచ్చితమైన ఉచ్ఛారణయై యున్నదని సర్వసాధారణమగా అంగీకరింపబడని సంకరమయిన పదమై యున్నది.

యూదు ప్రధాన యాజకుడు యేసునకు, మనకు విమోచనమును సమకూర్చినవానికి, తక్కువైనవాడై యుండెనని – అట్లయినను ఆయనకు న మూనాయై యుండెనని – చూపించుట ఈ పత్రిక ముఖ్య ఉద్దేశమై యుండింది. మనము క్రీస్తునందు "దేవుని నీతి యగుదుము" (2 కొరింథీయులకు 5:18–21). పాపముల ప్రాయశ్చిత్తార్థమైన సాధనంగా, యేసు నరావతారి యగుట ఆవశ్యకమై యుండింది.[45] మానవుడైన ఏ ప్రదాన యాజకుడైనను అర్పించిన బల్యర్పణ పాపములకు పరిహారము కలుగజేయగలిగిన దాని కంటె యింకా ఎక్కువ గొప్పదైయుండిన బలియాగం ఇందుకు అవసరమయ్యింది.

మనము చేసిన తప్పుకు మనము క్షమాపణను అనుభవించక, దాని గూర్చి సిగ్గుపడనంత వరకు, యేసు చేసిన కార్యం మన యెడల అది సాధించాల్సిన ఫలితమును సాధించాల్సిన విధంగా సాధించదు. మన కోసం మరణించకుండానే క్రీస్తు మన పరిస్థితులను అర్థంచేసికోగలవాడై యుండినప్పటికిని, ఆయన ఈ లోకమునకు రాకుండినట్లయితే, ఆయన మన యెడల ప్రదర్శించిన సానుభూతి యందు నమ్మకముంచుటకు మనకు ఎంతో కష్టమయ్యేది. "ఏదైన ఒక పటము వెయ్యి మాటలతో సమానం; కాని ఒక ప్రదర్శన పది వేల పలుకులతో సమానమవుతుంది. అందుకే యేసు ఈ లోకానికి వచ్చాడు."[46] మన వేదనలన్నింటిని అనుభవించడం ద్వారా ఆయన తన ప్రేమను ప్రదర్శించాడు; కాబట్టి, మనము శోధింపబడినప్పుడు సమయానుసారమైన సహాయాన్ని మనకు ఎలా అందించాలో ఆయనకు తెలుసు. మనకు సహాయం చేయడానికి మరో విధమైన శక్తియైనా ఆయనకుండేదే, కాని ఆయన ఇప్పుడు మనకు సహానుభూతిని సముచితంగా తెలియజేయడానికి సమర్థుడై

యున్నాడు.

**వచనము 18**. "సహాయము చేయగలవాడై" లేక "సమయానుసారమైన సహాయమును అందించుచటకు" (KJV) అనే మాటలకు గల, *boētheō* అనే పదం, "సరిగ్గా సహాయం అవసరమైన సమయంలో సహాయాన్ని అందించుట" అనే అర్థమీయగలదు.[47] "నమ్మకముగల" మరియు ప్రధాన "యాజకుడు" అనే మాటలు వాడబడుట, వెనువెంటనే 3:1, 2[48]లో మొదలగుచున్న విషయంతో ఈ వచనములను కలుపుచున్న "జోడింపు" మాటలై ఉన్నాయని చెప్పుకొనడుచున్నది.

**శోధింపబడువారికి** క్రీస్తు సహాయము చేయుచున్నాడు. వారు తిరిగి యూదు మతములోనికి మరలివెళ్లునట్లు ఈ పత్రిక గ్రహీతలు బహు తీవ్రముగా శోధింపబడి యుండవచ్చు, కాని వారు తిరిగి మళ్లవలసిన అవసరం లేనేలేదని వారు ప్రోత్సహింపబడ్డారు. వారి ప్రధాన యాజకుడు, పరలోకమందలి తన సమస్త వైభవంతో, వారి కోసం విజ్ఞాపనచేస్తూ దేవుని సమక్షంలో ఉన్నాడని వారికి తెలియజెప్పబడింది (హెబ్రీయులకు 7:25). ఆయన మన వలెనే శోధింపబడినాడని తెలియడం యింకా ఎక్కువైన ప్రోత్సాహకరమై యున్నది. మనము ఈ వాస్తవమును ఎంత మేరకు నమ్ముతామో, మన విశ్వాసం కూడా అంతే మేరలో ఉంటుంది!

ఆయన పరిపూర్ణుడైన మన ప్రధాన యాజకుడుగా మనకు పరిచర్య చేయునట్లు యేసు మన మానవత్వంలో కొంత కాలంపాటు పాలుపంచుకున్నాడు. శోధన బాధల గూర్చి అక్షరాలా అర్థంచేసికోడానికి చాలినంత కాలం వరకు ఆయన దేవదూతల కంటె కొంటెం తక్కువైనవాడుగా చేయబడ్డాడు. ఆయన చేసిన సృష్టి క్రమంలో భాగంగా ఆయన జీవించి, ఆ మీదట మరణించుట ద్వారా, ఆయన మరణ పాశములను త్రెంచివేసాడు, ఐహిక పరీక్షలను మరియు మన స్థానంలో సిలువవేయబడుటను సహితం అనుభవించడానికి ఆయన చూపిన ఇష్టము ఆయన మన యెడల కలిగియున్న సాటిలేని ప్రేమకు సాక్ష్యమిచ్చుచున్నది. ఆయన సమకూర్చిన ప్రాయశ్చిత్తం లేకుండినట్లయితే, అయ్యో, మనమెంతగా నశించిపోయెడివారమో!

### అదనపు అధ్యయనము కొరకు:
### సాతాను

యేసు అపవాదిని "మరణము ద్వారా" నాశనము చేయుటకు వచ్చాడు (వ 14). స్పష్టంగా, ఈ నాశనము అపవాది యొక్క కొన్ని "శక్తుల" గూర్చినదై యుండింది. ఇది బయలుపరచబడనంత వరకు, సాతాను "మరణ దూత" యని వర్ణింపబడి యుండవచ్చు. దేవునికి మరియు సాతానుకు మధ్య ఎదురైన నిర్ణాయాత్మకమైన ఎదుర్కోలు సిలువ మీద ఎదురయ్యింది.[49] నిశ్చయంగా యేసు ఈ లోకానికి రావడంలో ఇదొక ప్రధాన హేతువై యుండింది: సాతాను శక్తి నలుగగొట్టబడవలసినదై యుండింది. గనుక ఇక వానికి ఈ లోకంలో మిగిలిపోయిన శక్తికి మనము మరీ ఎక్కువ పరపతిని ఇవ్వకుండుట ఉత్తమం, ఏలయనగా క్రీస్తు వానిని ఓడించాడు.[50] "దుష్టుడు మరియు సాతాను" (రెండింటి అర్థం "అపనిందమోపువాడు," హెబ్రీ, గ్రీకు, మరియు ఆంగ్లములో ఇదే నామము; ప్రకటన 20:2) మానవ జాతిని వంచించి పాపమునకు పర్యవసానంగా మరణాన్ని తెచ్చిపెట్టాడు.[51]

వాస్తవానికి, వాడు ఎవ్విధంగా చూచినా అవాస్తవికమైనవాడే; వాడొక నకిలీయై యున్నాడు. వాడొక గర్జించు సింహము ఎవరిని మ్రింగుదునా యని వెదకుచు తిరుగుచున్నాడు (1 పేతురు 5:8); కాని వాడు నిజమైన "యూదా గోత్రపు సింహము," మెస్సీయయై యున్నవాడు కాడు (ప్రకటన 5:5).

దేవుడు కాదు, కాని సాతాను మరణమునకు కారణమై యున్నాడని యూదులు నమ్మారు. యేసు అపవాది గూర్చి చెప్పుచూ, "... వాడు సత్యమందు నిలిచినవాడు కాడు," అనగా ఒకప్పుడు నిలిచియుండినాడను ధ్వనింపునిస్తుంది. ఆది నుండి వాడు ఒక "అబద్ధికుడు" మరియు "నరహంతకుడు" అయియున్నాడు గనుక, మానవులను పాపము లోనికి మరులు గొల్పుతు తద్వారా మరణమును కలుగజేస్తున్నాడు (యోహాను 8:44). "సాతానుకు కలిగిన శిక్షావిధి" (1 తిమోతి 3:6) అనే పదజాలము ఎవరిపైనైనను సాతాను విధించిన శిక్షావిధియై యుండజాలదు, ఏలయనగా శిక్ష విధించగల శక్తి వానికి ఉన్నదనుట సందేహమే. దానికి బదులుగా, ఈ మాటలు, వాని అహంకారమునకు పరిణామంగా "అపవాది గురైన శిక్షావిధి" అనే అర్థమునీయవచ్చు. వాడు మన మరణమునకు కేవలము పరోక్ష హేతువై యుంటున్నాడు.

దేవదూతలు పాపము చేసినప్పుడు వారు, "పాతాళ లోకమందలి కటికి చీకటిగల బిలములలోనికి త్రోసివేయబడిరని" పేతురు చెప్పాడు (2 పేతురు 2:4). సాతాను పరలోకములో నుంచి వెళ్లగొట్టబడిన తరువాత వాడు మానవ పతనమునకు కారకుడయ్యాడనేది స్పష్టమవుతుంది. దేవుడు దీనిని ఎందుకు అనుమతింతాడు, మనము చెప్పజాలము – కాని దేవుడు వాని విషయంలో అనుమతించు శక్తిని మాత్రమే వాడు కలిగియుండగలడనేది నిశ్చయం (యోబు 1:12; 2:6). మానవున్ని పరీక్షించి వానిని మరింత బలవంతుని చేయడానికి దేవుడు సాతాను కార్యకలాపమును అనుమతించి యుండవచ్చు, ఏలయనగా శోధన ఎదిరింపబడినప్పుడు, అది ఒకనిని ఉత్తమమైనవానిగా తీర్చి దిద్ది, దేవునికి మహిమ కలుగజేస్తుంది (యోబు జీవితం అటుతరువాత కలుగజేసినట్లు). సాతాను యొక్క సలహా మేరకు మానవ జాతి ఆత్మసంబంధంగాను, శారీరక సంబంధంగాను చచ్చిపోయింది. ఒక విధంగా, మానవునిపై అధీనం కలిగియుండుటకు ఇది వానికొక అవకాశం కల్పించింది, సాతానును ఈ లోకాధిపతిగా చేసింది (యోహాను 12:31; 14:30; 16:11; 2 కొరింథీయులకు 4:4 చూడుము). అప్పుడు మానవుడు సాతానుకు కాల్పనిక బానిస అయ్యాడు (యోహాను 8:34; రోమీయులకు 6:16).

## అన్వయము

**ఒకడు కొట్టుకొనిపోవుటకు గల కారణమేమి? (2:1-4)**

అనేక కారణములనుబట్టి ఒకడు కొట్టుకొనిపోవు అపాయములో చిక్కుకొనవచ్చు. *వారు తెలిసికొనిన సత్యము ఎంతో ప్రాముఖ్యమైనదను విషయాన్ని కొందరు సంపూర్ణంగా తెలిసికొనరు.* తన ఆత్మను రక్షించగల సత్యమును ఒకడు తెలిసికోడానికి ద్వారములు తెరువబడినప్పుడు, అది వారి దైనందిన జీవితానికి ఏమంత ముఖ్యం కాదులే అంటూ అనేకులు విషయాన్ని పక్కనబెట్టేస్తారు. ఒకడు అనుసరించడానికి ఇదొక అపాయకరమైన

గమనమై యున్నది. నీతి, ఆశానిగ్రహము, మరియు రాబోవు విమర్శ విషయమై ఆయన చేయుచుండిన తర్కము ద్వారా రాజైన ఫేలిక్సు ఎదుర్కొనుచుండిన అపాయము గూర్చి అపొస్తలుడైన పౌలు ఆయనను హెచ్చరించాడు (అపొస్తలుల కార్యములు 24:25). ఇటువంటి విషయాల గూర్చి ఆలోచించడానికి యింకా ఎక్కువ అనువైన సమయం కావాలని ఫేలిక్సు ఆశించుచుండెను. "సానుకూల సమయంలో" ఎన్నడూ నిన్ను సమీపించదు. పాపము విషయమై పశ్చాత్తాపపడుట గూర్చిన అవసరం ఎన్నడూ సులభమైంది లేదా క్రమరహితమైంది కాదు. పరాధీనమైన పాపులకు రాబోవుచున్న తీర్పును గుర్తుచేయడానికి ప్రతి తరుణమును మనము చేజిక్కించుకొనవలెను. అందరూ విధేయులు కావలెనని ప్రజలను హెచ్చరించడానికి పౌలు రాబోవుచున్న తీర్పును మూలాధారంగా చేసికున్నాడు. విమర్శ దినం రాబోవుచుండిందనియు, అది మనము ప్రభువునకు భయపడాల్సిన హేతువై యున్నదనియు పౌలు ఎరిగియుండెను (2 కొరింథీయులకు 5:10, 11).

*క్రొత్త నిబంధన ఆధారంగా మనము ఎలాగైనా క్షమింపబడుదుమని అనుకొనడం కొట్టుకొనిపోడానికిగల మరొక కారణమై యున్నది.* పాత నిబంధన ప్రకారం మనము మన రాబడి అంతటిలోని దశమ భాగమును దేవునికియ్యవలసి యున్నదని మనము చదువుచున్నాము గనుక, "కచ్చితమైన ఆ నియమాన్ని నేను పాటిస్తూ, అంత మొత్తం ఇవ్వాల్సిన పని లేదు, అందుకు నేను సంతోషిస్తున్నాను" అనుకుంటాము. వాస్తవానికి, క్రొత్త నిబంధన ప్రకారమైన మన బాధ్యతలు అధికమైనవై ఉన్నాయి; యూదులు అనుసరించుచుండిన ఒక పద్ధతిని అనుసరించడం కంటె, సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించడానికి మనము యింకా ఎక్కువ ఉదారతతో ఇవ్వాల్సిన అవసరమున్నది. పుణ్యాత్ములై యుండటానికి కొందరు ప్రయత్నిస్తారు, సాధిస్తారు, ఎదుగుతారు, కాని వారు చేసే పనులు చాలా తక్కువ. ఒక మైలు దూరం రమ్మన్నవానితో కూడ "రెండు మైళ్లు వెళ్లడం"లో గల ఆనందానుభూతి గూర్చి యేసు బోధించాడు (మత్తయి 5:41 చూడుము). చేయవలెనని మనకు ఆజ్ఞాపింపబడినదంతా చేసిన తరువాత కూడ మనము "నిష్ప్రయోజకులమైన దాసులమై" యుంటామని ఆయన ఉపదేశించాడు (లూకా 17:10).

*ఈ జీవిత సుఖానుభూతులకు మనము అతి సులభంగా ఆకర్షింపబడుదుము, మనము కొట్టుకొనిపోడానికి అవే అతి గొప్ప కారణం కాగలవు.* మన హృదయాలు సులభంగా "యీ జీవన సంబంధమైన విచారముల చేతను ధనభోగముల చేతను అణచివేయబడి పరిపక్వముగా ఫలించము" (లూకా 8:14). ఆత్మసంబంధమైన గొప్ప ఆసక్తితో ఆరంభిస్తారు, కాని లోతైన విశ్వాసము లోనికి రాక, లోబడుచుండని అనేక మంది యౌవనులను మనము చూడగలము. వారికి తెలియకుండానే, తరచుగా వారి ఆత్మల నిత్య నాశనమునకు కొట్టుకొనిపోతుంటారు. సుఖానుభూతులు మనలను దేవుని నుంచి దూరం చేసినప్పుడు, అసలైన విషయంలో మనము నిరాశాజనకంగా నశించినవారమవుతాము. "నాకు సమయం లేదు," అని అనుకోడానికి ఆరంభించి, మన దృష్టికి అత్యంత ప్రధానమైయున్న ఆనందానుభూతిని సమర్థించుకోడానికి ఏవేవో నెపములు చెప్పుతుంటాము.

మానవులను రక్షించుటకు సువార్త నేటికిని శక్తిగలదై యున్నది (రోమీయులకు 1:16). స్నానం చేసేప్పుడు శరీరం మీది మురికి అంతా పోవాలని ఎలాగైతే సబ్బు రాసుకుంటామో,

అలాగే మన పాపములను కడిగివేసుకోడానికి సువార్త అనే సబ్బును రాసుకొనాల్సిన అవసరం ఎంతైనా వున్నది. బైబిలులో గల సమృద్ధియైన సత్యం లోకమంతటిని రక్షించగలదు; కాని పుచ్చుకొనని ఔషధం ఎలాగైతే రోగికి గుణమీయదో, అలాగే సువర్తమానమును వినక, (కొన్ని పర్యాయాలు విని కూడా) దానికి లోబడనంత వరకు, సువార్త మనిషిని రక్షించదు.

**పాపమనగా నేమిటి (2:1, 2)**

పేరాశ వలన మరణమును కొనితెచ్చుకున్న వానికి ఉదాహరణంగా పాత నిబంధనలో ఆకాను పేర్కొనబడి యున్నాడు (యెహోషువ 7), ఇదే విధంగా మరణపాలైన దంపతులకు ఉదాహరణంగా క్రొత్త నిబంధనలో అననీయ, సప్పీర పేర్కొనబడియున్నారు (అపొస్తలుల కార్యములు 5). దేవుని నిర్దిష్టమైన చిత్తమును ఉల్లంఘించుట, పాపము. 1 యోహాను 3:4లో, "ఆజ్ఞాతిక్రమము" అనగా నియమములకు వ్యతిరేకంగా ప్రవర్తించుట, లేదా దానిని "ఉల్లంఘించుట" అని అర్థం. సంబంధిత మాట *anomia* అయియున్నది, ఇది అక్షరాలా "నియమమునకు వ్యతిరేకంగా" అని అర్థమిచ్చుచున్నది. తొట్రిల్లుచు, పడిపోవుచునుండు అనేక మంది క్రైస్తవులకు నింద్యమైన నైతిక ఉల్లంఘనల విషయంలో శిక్షావిధి ఉండకపోవచ్చు, కాని వారు చేయవలసినది చేయడంలో చూపిన నిర్లక్ష్యమునుబట్టి శిక్షావిధి ఉంటుంది. తన నిత్య రక్షణ గూర్చి నిశ్చయపరుడై యుండగోరువాడు, తన జీవితంలో 2 పేతురు 1:5–11లో గల "సత్‌క్రైస్తవ సద్గుణములను" అభ్యసించవలెను. అప్పుడు వాడు "ఎప్పుడును తొట్రిల్లడు" (వ 10). కాబట్టి, పేతురు సూత్రీకరించిన షరతులను అనుసరించినట్లయితే, కృపలో నుంచి ఎన్నటికిని తొట్రిల్లకుండుట సాధ్యమే. వాని విశ్వాసమునకు "పూర్ణ జాగ్రత్త"ను (వ 5) చేర్చినప్పుడు, సరైన దిశలో పురోగమిస్తున్న అభివృద్ధిని ఒకడు అనుభవించవచ్చు, ఈ విధంగా జాబితాలో నున్న సద్గుణములలో అంతకంతకు ఎక్కువగా అభివృద్ధి నొందవచ్చు.

**పరిశుద్ధులు చేసే పాపములు (2:1–4)**

"పరిశుద్ధుల పాపములు" అనే శీర్షికను తీసికొని వరుసగా కొన్ని ప్రసంగములు చేసిన ఒక ప్రబోధకుని గూర్చి Warren W. Wiersbe చెప్పాడు. ఈయన సంఘ సభ్యులలో ఒకని చేత తీవ్రంగా చీవాట్లు పెట్టబడ్డాడు. ఆ సభ్యుడు, "ఎంతైనా," "క్రైస్తవుని జీవితంలోని పాపము ఇతరుల జీవితములోని పాపమునకు భిన్నమైనదని" అన్నాడు. అందుకు ఆ ప్రబోధకుడు, "నిజమే," "అది మరీ ఘోరంగా ఉన్నది!" అని సమాధానమిచ్చాడు.[52]

**మనమెలా తప్పించుకొనగలము? (2:3–4)**

2:3–4లో గల ప్రశ్న అలంకారయుక్తమైనదై యున్నది, సమాధానం అందులోనే ఉన్నదను అర్థమిచ్చుచున్నది: *ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల మనము తప్పించుకొనలేము!* మరొక సమాధానం 2 థెస్సలొనీకయులకు 1:6–10లో మామూలు మాటల్లో చెప్పబడి యున్నది. వారిని విమోచించుట ఏమాత్రమును సాధ్యపడదు అన్నంత కఠినంగా కొందరి హృదయాలు తయారవుతున్నాయి. ఇదొక వాస్తవామైన విషయమై యున్నదను విషయాన్ని మనము హెబ్రీయులకు 6:4–6 మరియు

10:26–29ను అధ్యయనం చేసేప్పుడు అర్థంచేసుకుంటాము. పౌలు, 1 తిమోతి 4:1–3లో, కొందరు "వాతవేయబడిన మనస్సాక్షిగలవారై" సత్యమునకు బదులుగా అబద్ధములు పలుకుచుందురని పౌలు సూచించాడు. పశువులకు వాతవేయబడినప్పుడు, ఆ స్థలంలో వెంట్రుకలు యిక మీదట పెరగవు, అలాగే సత్యము దానిని ప్రభావితం చేయలేనంతగా మనస్సాక్షి వాతవేయబడవచ్చు. ఒక కవి ఇలా రాసాడు,

ఒక సమయమున్నది,
అది ఎప్పుడో, ఎక్కడో మనకు తెలియదు,
మానవుల గమ్యమునకు గుర్తుపెట్టునది,
మహిమ లోనికి లేదా నిరాశానిస్పృహలోనికి.

ఒక రేఖ ఉన్నది, అది మన కంటికి కనబడదు,
కాని ప్రతి పథంలో అది పయనిస్తుంది;
దేవుని సహనము మరియు ఆయన ఉగ్రతకు,
మధ్యలో దాగియున్నదొక సరిహద్దు.[53]

ఈ రేఖను ఒక స్వధర్మభ్రష్టుడు దాటగలడని హెబ్రీ 6:4–6 సూచించుచున్నది. అది ఆరాధనను అలక్ష్యం చేయుటతోను, మరియు "దేవుని కుమారుని పాదములు త్రొక్కిన" ఒక స్ఫూర్తిని వర్థిల్లజేసికొనడానికి "బుద్ధిపూర్వకంగా పాపము చేయుటను" కొనసాగించడం చేతను ఆరంభంకావచ్చునని హెబ్రీయులకు 10:25–29 దాని అంతర్భావమును తెలుపుతున్నది. "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (10:31). "కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నామని" పౌలు ఎందుకు సెలవిచ్చాడో (2 కొరింథీయులకు 5:10, 11) అర్థంచేసికోడానికి ఇటువంటి వాక్యభాగములు మనకు సహాయకంగా ఉంటాయి. మనము విశ్వసనీయులము కానప్పుడు మనలను కాపాడటానికి మనము దేవుని కృపపై ఆధారపడజాలము. వదిలిపెట్టడం వలన కలిగే అపాయము గూర్చి మనము జాగరూకులమై యుండవలెను, ఎందుకనగా, లేదంటే దాని పర్యవసానంగా మనము ఈ జీవితంలో బొత్తిగా నిరీక్షణలేనివారమవుట మాత్రమే కాదు, కాని శాశ్వతంగా దండింపబడినవారమగు సాధ్యత కూడ కలదు.

**అద్భుతములు అనవసరం**

అద్భుతములు ఆగిపోయాయి; సందేశం సంపూర్ణంగా ధ్రువీకరింపబడినప్పుడు, అవి అనవసరమయ్యాయి. ధ్రువీకరింపబడుచుండిన ప్రక్రియ అదివరకే భూతకాలంలో ఉండిందని మార్కు 16:20 సూచింపవచ్చు. క్రైస్తవుల వ్యక్తిగత అవసరాలకు స్థానం కల్పించడానికి అద్భుతములు ఉద్దేశింపబడలేదు. ఇందువల్లనే కావచ్చు, తిమోతి తన కడుపు జబ్బు నిమిత్తము "కొంచెము ద్రాక్షారసము" త్రాగవలసి వచ్చింది (1 తిమోతి 5:23). "అయ్యా, పౌలు గారూ, అద్భుతములు చేయగల మీ వరములతో యౌవనుడైన తిమోతిని మీరెందుకు బాగుచేయకూడదు?" అని మనము అపొస్తలుడైన పౌలును ప్రశ్నించవచ్చు. పౌలు రోగియై యుండిన త్రోఫిమును మిలేతులోనే విడిచిపెట్టవలసి వచ్చింది (2 తిమోతి 4:20). పౌలు చేసిన ఈ పనికి మనము ఆయనను గద్దించాల్సి వుంటుందా?

ఒక గాయమును తక్షణమే నయంచేయగలవారు ఈ రోజుల్లో ఒక్కరు కూడా లేరు. నయం చేస్తే, అదొక అద్భుతమవుతుంది.

**విశ్వాస సహితమైన ప్రార్థన**

క్రీస్తు శక్తి చేత స్వస్థపర్చుచున్నామని స్వాధికారంతో చెప్పుకొనెడి బోధకులైనవారిలో అనేకులు ఈనాడు రోగుల కొరకు ప్రార్థనలు చేయడానికి వారి “పాస్టరు”ను (ఏక వచనం) పిలిపిస్తారు, కాని “పెద్దలను” (బహు వచనం) పిలిపించరనే విషయాన్ని గమనించండి. స్వస్థపరచు ఆత్మసంబంధమైన వరము కలిగియున్న పెద్దల ప్రార్థన మరియు విశ్వాసము ద్వారా స్వస్థత కలుగుతుందని యాకోబు హామీ ఇచ్చుచున్నాడు (1 కొరింథీయులకు 12:9; యాకోబు 5:14–16). అస్వస్థతగా ఉన్నవారికి ఈ రోజుల్లో ఏమని చెప్పబడుతుంది? “మీకు చాలినంత విశ్వాసమున్నట్లయితే, మీరు బాగుపడుదురు.” ఏది ఏమైనా, “విశ్వాససహితంగా చేయబడిన ప్రార్థన” గూర్చి యాకోబు చెప్పుచుండెను, అనగా అది ప్రార్థించువానిలో గల విశ్వాసమని అర్థం. “ఒక ప్రక్క వాని జీవితకాలమంతా పాపములోనే గడిపినవానిని స్వస్థపరుస్తూ, మరొక ప్రక్క బాగుచేయడానికి విశ్వాసముగలవారు అందుబాటులో ఉన్నప్పుడు, అమాయకులైన శిశువులు చనిపోడానికి దేవుడు ఎందుకు అనుమతిస్తాడు?” అనేది ఒక ప్రశ్న. దేవుని విధానాలు కొన్ని పర్యాయములు శోధింపనశక్యమైనవై ఉంటుండగా, అద్భుతముల వెనుక నున్న ఉద్దేశం లేఖనములలో తెలియజెప్పబడి యున్నది – నిత్యజీవమును పొందుదుమను విశ్వాసముతో సువార్తమానము నమ్మబడునట్లు దానిని స్థిరపరచుట (యోహాను 20:30, 31). నిరంతరాయమైన ధ్రువీకరణము అవసరం లేదు.

యాకోబు 5వ అధ్యాయంలోని పరిస్థితి సంఘ పెద్దలు అద్భుతములు చేయు శక్తి కలిగియుండిన ఆనాటి కాలమునకు పరిమితమైనదై యుండింది. మనకు అటువంటి అద్భుతములు చేయ శక్తి గల సంఘ పెద్దలు ఇప్పుడు లేరు, నూనె రాయడం, అద్భుతకరమైన స్వస్థత నిశ్చయంగా కలుగుతుందను సంతోషానికి ఒక గురుతై యుంటుంది. సాధ్యమగుచున్నట్టుగా, నూనె రాయడం, గాయమును కడిగి, కట్టు కట్టి, నిశ్చయమైన స్వస్థత గూర్చి ఆనందోత్సాహం చేసికొనడానికి లేవడమవుతుంది. అది “ఆనంద తైలమై” యుండవచ్చు (కీర్తనలు 45:6, 7; హెబ్రీయులకు 1:8, 9లో ఉల్లేఖింపబడింది). భోజనపు బల్ల యొద్ద కూర్చుండి భోంచేయడం మరియు నూనె రాయడం, కీర్తనలు 23:5లో సంతోషకరమైన సందర్భమునకు సంకేతములై యున్నవి.

“యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును” (హెబ్రీయులకు 13:8), కాని ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు చేసిన విధంగానే, ఈ రోజుల్లో కూడ అద్భుతములు చేయుచున్నాడనేది ఈ వాస్తవము యొక్క అర్థం కాదు. ఒకప్పుడు ఆయన మానవుల మధ్య సంచరించాడు, కాని ఆయన ఈనాడు మన మధ్య శరీరధారియై లేడు. దేవుడు ఒక నాడు నేల మంటి నుంచి మానవున్ని సృజించాడు, కాని ఇదే కార్యమును ఆయన ఈనాడు ప్రత్యక్షంగా చేయడు. క్రీస్తు సదాకాలము ఏకరీతిగా ఉన్నాడు, కాని ఆయన ఎల్లప్పుడు ఒకే విధంగా పనులు చేయడు.

**ప్రజల పట్ల దేవునికి గల ఆందోళన (2:6-8)**

మనము ఈ విషయమై ఆలోచన చేసినప్పుడు, దేవుడు, అపారమైన తన గొప్పతనం చొప్పున, ఇహలోక సంబంధమైన ఒక చిన్న గులకరాతి వంటి పుడమిపై జీవించు అల్పులైన, దయనీయమైన మానవుల విషయం ఆందోళన చెందుచున్నాడనే విషయాన్నిబట్టి మనము అమితమైన ఆశ్చర్యంలో మునిగిపోతాము! Hubble telescope మరియు విజ్ఞానశాస్త్రసంబంధమైన ఇతర పురోగమనములతో, అంతరిక్షము ఎంత విశాలమైనదిగాను, అవగాహనకు అందనిదిగాను ఉన్నదో మనము తెలిసికొనుచున్నాము. సౌర కుటుంబము యొక్క నాభిని పోల్చి చూడగా, అది అల్పమైన సూర్యుడై యున్నది. మన పాలపుంత యొక్క కేంద్రం నుంచి, సూర్యుడు 35,000 "కాంతి సంవత్సరము" ల కంటె ఎక్కువ దూరంలో ఉన్నాడని మనకు తెలియజెప్పబడుతుంది. దేవుడు, ఈ విశాల విశ్వమంతటిని సృజించినవాడు, ఆయన కుమారునిగా ఈ చిన్న భూగ్రహానికి వచ్చాడు.

*Newsweek* మాస పత్రిక 2002లో ప్రచురింపబడిన సూర్యుని గూర్చిన ఒక వ్యాసంలో, "విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఇప్పటి వరకు కనీ వినీ ఎరుగనంతటి భారీ సూర్య తేజస్సు సూర్యుని నుంచి గత సంవత్సరం విడుదల చేయబడిందని" నివేదింపబడింది. "దట్టంగాను, ప్రాణాంతకమైనవిగాను ఉండిన వికిరణ ప్రసార భారీ ముద్దలు" బలవంతంగా సౌర కుటుంబం లోనికి పేలిపోయినవా! ఒక భారీ అగ్ని జ్వాల వందల కొలది లక్షలాది మైళ్ల దూరం విస్తరించి యుండింది. అదృష్టవశాత్తు, సౌర కుటుంబము పెద్దదై యున్నది, భూగ్రహం చాల చిన్నది. ఈ జ్వాల భూగ్రహంలో నున్న మనలను తాకలేదు - కాని ఇలాగే ప్రతీసారి జరుగకపోవచ్చు. "ఇదే పేలుడు సూటిగా తాకియుండినట్లయితే, విద్యుత్ సరఫరా నిలిచిపోయేదే, సమచార స్రవంతికి తీరని భంగం కలిగేదే, వికిరణ ప్రసారం వలన జన్మత: ఎన్నో అంగవైకల్యములు ఏర్పడేవే, చెప్పనశక్యమైన ఉత్తర ధ్రువ ప్రకాశం ఉండేదే అని వేరుగా చెప్పనక్కర్లేదు." "భారీ ఎత్తున ఎగయు పొగపురి గొప్ప హాని కలిగించేదే," కాని "అలా జరగకపోవడం చాలా అరుదు" అని రచయిత అంగీకరించాడు.[54] భూమిని నాశనమ చేయడానికి దేవుడు ఇటువంటి పేలుడును ఉపయోగించుకొనవచ్చు కదా అని ఊహించుకొనడం సులభమే (2 పేతురు 3:10-13 చూడుము). ఆయన ఒక మాట పలికినప్పుడు ఆయన పలికిన ప్రకారంగా ఈ ప్రపంచం నాశనమగుటను దేవుడు అనుమతిస్తాడు, కాని ఈలోగా మనము మారుమనస్సు పొందవలెనని ఆయన మనకు అనేక అవకాశములను అనుగ్రహించుచున్నాడు (2 పేతురు 3:9). ఈ విశాల విశ్వమంతా దేవుని అధీనంలో ఉన్నది.

**మారుమనస్సు పొందాల్సిన సమయం (2:9, 10)**

ఏంచేస్తే దుష్టులు మారుమనస్సు నొందుతారు? AIDS (ఎయిడ్స్) వంటి ఆరోగ్యం చేకూరనియ్యక, మానవులలో అధిక శాతం మంది తమ కళ్లను తెరిచేలా చేసే అదుపులేని రోగాల పరంపరయా? సెప్టెంబర్ 11, 2001 నాటి ఉగ్రవాదుల దాడి, న్యూ యార్క్ నగరం, పెంటగన్, మరియు పెన్సిల్వేనియాలో అనే ప్రాణాలు తీసిన దాడి, అమెరికా దేశవాసులను అధిక స్థాయి ఆధ్యాత్మికత దిశగా మేల్కొలిపినట్లు అగుపించింది. ఉగ్రవాదుల దాడులు మరొక పర్యాయం జరిగియుంటే లేదా ఒక పెనుతుఫాను లేదా ఒక భూకంపం

వలన అపారమైన ప్రాణ నష్టం కలిగియుంటే, మితిమీరిన విధ్వంసం సృష్టింపబడియుంటే, తత్ఫలితంగా ఒక గొప్ప ఉజ్జీవం ఊపందుకునేదే. ఇటువంటి విషాదాంతమైన సంఘటనలు ప్రజలను మేల్కొపిపి, వారు తమ్మును తాము రక్షించుకొనలేరనియు, కాబట్టి ఒక్కడే నిజమైన మరియు సజీవుడైన దేవుని యొద్దకు రావలసిందే అనే గ్రహింపును కలుగజేస్తాయి! ప్రజలు మారుమనస్సు నొందవలసిందని వారిని విన్నవించుటకుగాను యేసు, లూకా 13:1–5లో, ప్రమాదవశాత్తైన మరియు ఉద్దేశపూర్వకమైన మరణముల గూర్చి చెప్పాడు. నశించినవారు, సజీవులుగా విడిచిపెట్టబడిన వారి కంటె ఎక్కువ దుష్టులేమీ కాదు; కాని వారి మరణములు మనము మారుమనస్సు నొందునట్లు చేయు మందలింపులై యుండవలెనని, ఆయన చెప్పాడు. ఇటువంటి వర్తమానకాల సంఘటనలను, యేసు చేసికొనిన విధంగానే మనము కూడ సద్వినియోగము చేసికొనవలెను.

**క్షమాపణను సమర్థించుకొనుట (2:9, 10)**

లోకమును రక్షించు నిమిత్తము తన ప్రియ కుమారుని మరణము గాక, మరొక మార్గము సాధ్యమైనదై యుండినట్లయితే, దేవుడు దానిని కనుగొనగలిగి యుండేవాడే. మరేవిధంగా దేవుడు మన పాపముల కొరకు మూల్యము చెల్లించగలడు? పాపము ఎంతో భయంకరమైనది, ఎంతో క్రూరమైనది, మరియు ఎంతో భారీదై యున్నది, గనుక కనీసం మన పాపములలో ఒక్క పాపమైనా క్షమింపబడు నిమిత్తం మనలో ఏ ఒక్కరమైనను మూల్యము చెల్లించజాలము.

ఆయన మానవాళి యెడల కలిగియున్న ప్రేమనుబట్టి, దేవుడు మన పాప ఋణమును తీర్చడానికి మరొక మార్గమును కనుగొన్నాడు. అందుకు పరిపూర్ణమైన బల్యర్పణతో కూడిన పూర్తి చెల్లింపు ఆవశ్యకమై యుండింది. ఈ ప్రమాణమునకు ఆయన అద్వితీయ కుమారుడు మాత్రమే సరిపడినవాడై యుండెను. ఆ కుమారుడు, క్రీస్తు, నరావతారమెత్తుటకును, ఈ పుడమిపై జీవించుటకును, మరియు మానవాళి పాపముల కొరకు మరణించుటకును అంగీకరించాడు. సంభవించినట్లుగా, "మనమాయన యందు దేవుని నీతి అగునట్లు, పాపమెరుగని యేసు మన కొరకు పాపమయ్యాడు" (2 కొరింథీయులకు 5:21).

దేవుడు, క్రైస్తవ పద్ధతుల పరిధి లోపల, ఋణమును తీర్చుటకు అవసరమై యుండిన నిజమైన బల్యర్పణ కొరకు ఒక సాధనోపాయమును కలిగియున్నాడు. అతిక్రమముల విషయంలో న్యాయవంతమైన చెల్లింపును ఆశించని దేవునిని అనేక మతములు అంగీకరిస్తాయి, కాని కొందరు దండన విధింపబడినవారై యున్నారు, ఇతరులు పాపపరిహారార్థ బల్యర్పణ లేకుండానే రక్షింపబడియున్నారనే విషయాన్ని యాదృచ్ఛికంగా ఎవరు నిర్ణయిస్తారు. ఈ విధంగా వారికి దేవుని నీతిని నిర్వహించు న్యాయసమ్మతమైనది మరియు వేదాంతశాస్త్ర సంబంధమైన పద్ధతి లేదు. ఏది ఎక్కువ సహేతుకమైనదై యున్నదని తోచుచున్నది: న్యాయసమ్మతమైన చెల్లింపును గూర్చిన క్రైస్తవ భావనయా లేక మామూలుగా, "నేను మంచివాడను, కాబట్టి అంతా క్షమింపబడిందని" చెప్పే దేవుడా? (రోమీయులకు 3:23–26 చూడుము.)

### క్రీస్తు శ్రమనొందుట గూర్చిన ఆక్షేపణలు (2:10)

వారి మెస్సీయ శ్రమనొంది మరణించాడనే వాస్తవము, అనేక మంది హెబ్రీ క్రైస్తవులకు బుద్ధిపూర్వకముగా మరొకరిని అవమానపరచుట అయియుండింది. అది లేఖనానుసారమైనదై యున్నదనే విషయం మాత్రమే కాదు, కాని అది పూర్తిగా వారి ప్రయోజనము కొరకు తగినదైయున్న విషయమని కూడా వారు తెలిసికోవలసిన అవసరముండింది. శతాబ్దాల తరబడి యూదులు శ్రమలనుభవించినంతగా శ్రమల ననుభవించిన ప్రజలు వారి క్రొత్త రాజు, వారు శ్రమల ననుభవించినట్టుగానే వారి కొరకు ఇష్టపూర్వకంగా శ్రమల ననుభవించిన రాజు గూర్చి అర్థంచేసుకొని ఆనందించుట, అది స్వాభావికమైనదై యుంటుంది. హృదయములను మెత్తనజేసి, పాపులను తన యొద్దకు ఆకర్షించుటకు ఇతరుల పక్షాన చర్య చేపట్టుచుండిన ఒకని విన్నపమును దేవుడు ఎరిగియుండెను. ఇదంతా కూడ "అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుట" కొరకు ఉద్దేశింపబడినదై యుండింది (వ 10) – ఆ మహిమ సొలొమోను మహిమ కంటె ఎన్నో రెట్లు ఎక్కువ ఆశ్చర్యజనకమైన యుండినది, కొద్ది మందిని మాత్రమే రక్షించవలెనని దేవుడు ఎన్నడును కోరలేదు, కాని అందరును మారుమనస్సు నొందవలెనని ఆయన ఆశిస్తున్నాడు (1 తిమోతి 2:4; 2 పేతురు 3:9). దేవుడు మనకిచ్చిన దాని కంటె ఉత్తమముగా ఆకర్షించు వేరొక విధానమును వాడు రూపొందించుకొనగలడని ఎవడును వాని సొంత గ్రాహ్యము ప్రకారమైన జ్ఞానమునుబట్టి ఊహించుకొనకుందును గాక (యోహాను 12:32). సకల ప్రజలను ఆయన యొద్దకు ఆకర్షించుకోడానికి సువార్తను ప్రకటించడమే యింకను దేవుని విధానమై యున్నది (యోహాను 6:44, 45).

### క్రీస్తు స్థానములో (2:11)

ఒకడు క్రీస్తునందలి తన తోటి సహోదరకునికి తోడ్పడినప్పుడు, వాడు ప్రభువునకే తోడ్పడుచున్నాడనే ఆశ్చర్యమును గొలుపు ప్రకటనను యేసు మత్తయి 25:40లో చేసాడు. మరొకరి యెడల వారికి మేలును సమకూర్చు ఒక కార్యమును చేసినప్పుడు, "నేను వానికి క్రీస్తునయ్యానని" మనము అనుకుంటాము. కాదు, నీవు పొరబడుచున్నావు. నీవు వానికి క్రీస్తు కాలేదు, కాని వాడే *నీకు* క్రీస్తు ఆయ్యాడు! క్రీస్తు నందలి మన సాటి సహోదర సహోదరీల యెడల గొప్ప ఆదరముతో, అవసరమైతే వారి ప్రయోజనము నిమిత్తం వ్యక్తిగత త్యాగములు సహితం చేస్తూ, వ్యవహరించుట ద్వారా మనము క్రీస్తుతో గుర్తించుకుంటాము, నీవు క్రీస్తును కలుసుకోవాలని కోరుతున్నావా? నీవు ఆయన చేత "సహోదరుడు"/"సహోదరి" అని పిలువబడవలెనని ఆశిస్తున్నావా? అలాగైతే ఈనాడే, అవసరములో నున్న ఒక సహోదరున్ని లేదా ఒక సహోదరిని కనుక్కొని, కలిసికొని, వారి అవసరాన్ని తీర్చు. ఇలా చేయడం ద్వారా నీవు యేసుకు ఉపచారము చేయున్నవాడవవుతావు!

### మరణం: సాతాను యొక్క కీలకమైన శక్తి (2:14–15)

మానవాళి చివరి తరం, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు ఈ పుడమిపై జీవించియుండువారు తప్ప, అందరూ మరణిస్తారు (హెబ్రీయులకు 9:27; 1 థెస్సలొనీకయులకు 4:13–17). మరణం గూర్చి తీవ్రంగా ఆలోచించినప్పటికిని అల్పవిశ్వాసులై యుండువారు నిర్హేతుకమైన

భయాలు కల్పించుకోవచ్చు. చావడానికి భయపడటం సహజమే, కాని అది అవసరం.

ఒక యౌవనునిగా, చావు పట్ల మా అమ్మమ్మ చూపిన ఆషామాషీ వైఖరి విషయంలో నేను కొంత మేరకు దిగ్భ్రాంతి చెందాను. దేవాలయం వెనుకనే ఉన్న తన ఇంటి ముందరి ప్రాంగణంలో ఆమె కూర్చుండి యున్నప్పుడు, "చావడానికి నేను సంపూర్ణంగా ఇష్టపడుచున్నాను. దాని కోసమే వేచియుంటున్నాను. చావంటే నాకు భయమేమీ లేదు" అని చెప్పింది. ఆమె విశ్వాస స్థాయి, అది చేరుకోవాలని ఆమె కోరుకున్న చరమ స్థాయికి చేరుకున్నది; "గాఢాంధకారపు లోయలో ఆమె సంచరించుచుండగా" తన గొఱ్ఱెలకాపరి ఆమెతో ఉంటాడనే ఆత్మవిశ్వాసం ఆమెలో ఉండింది. అదే ఆత్మవిశ్వాసం ఆ సమయంలో నాకు కూడ ఉంటే ఎంతో బాగుంటుందని నేను ఆశించాను కాని అప్పుడు అది నాకు అంతగా లేకుండింది. ఇప్పుడు, ముప్పైఐదు సంవత్సరముల తరువాత, నేను అట్టి స్థాయికి దగ్గరగా చేరుకున్నాను – కాని, నిజముగా చెప్పుచున్నాను, నా విశ్వాసం మా అమ్మమ్మ విశ్వాసం ఎదిగినంత స్థాయికి చేరుకున్నదను నిశ్చయత యింకా నాలో ఏర్పడ లేదు.

అగస్టు 1999లో, నాకు తీవ్ర జ్వరం వచ్చింది, వెంటనే నన్ను ఆసుపత్రికి తరలించారు, నా చావు దగ్గరపడిందనుకున్నాను. ఏది ఏమైనా, నా భార్య, మా పిల్లలందరు, మరియు మా అల్లుడు ఉండిన మూడు వాహనాలు వరుసగా వెళ్లుచుండినప్పుడు, నేనెదురుచూడని మనశ్శాంతిని నేను అనుభవించాను. అప్పుడు నేను, "ఇదే నా ఆఖరి సమయమైనట్లయితే, నా విశ్వాసమును దేవుని యందును నాతో కూడ ఉన్న మా పిల్లలయందును ఉంచడానికి మరొక మంచి మార్గం గూర్చి నేను ఆలోచించలేను" అని అనుకున్నాను. అనేక సంవత్సరాల క్రిందటి ఆ సందర్భం మరియు దాదాపుగా నా ప్రాణంపోయినంతటి తీవ్రమైనదై యుండిన మోటారు వాహన ప్రమాదం, చావు గూర్చి నేను గంభీరంగా ఆలోచించునట్లు చేసాయి. చావును గూర్చిన భయాన్ని చంపివేయడానికి యేసు నందలి నా విశ్వాసం నాకు తోడ్పడింది. మనము వయస్సుమళ్లినవార మగుచుండు కొలది, మరి ముఖ్యంగా మన తోటి స్నేహితులు ఈ లోకాన్ని విడిచి వెళ్లుట గమనించినప్పుడు, మరణము గూర్చి మనము అతి తరచుగా ఆలోచిస్తుంటాము. చావు కొరకు మనం సిద్ధపడటానికి, కాలం మరియు అనుభవాలు మనకు తోడ్పడతాయి. మరియు ప్రతి అనుభం – అది ఆ సమయంలో ఎంతో కష్టమైందిగా తోచినప్పటికిని – దేవుని దీవెనయే అని మనము లెక్కించవచ్చు (రోమీయులకు 8:28). దేవుని వాగ్దానముల యందలి విశ్వాసం మరియు నమ్మకము మనకు అవసరమైయున్న సమస్త ఆదరణను అనుగ్రహించగలవు.

**యేసు మన కోసం ఏంతెచ్చాడు (2:14–15)**

కొన్ని సంవత్సరాల క్రితం, రీడర్స్ డిగెస్ట్ అనే పుస్తకం పీస్ చైల్డ్[55] అనే పుస్తకంలోని ఒక విభాగం పునఃర్ముద్రించబడింది. న్యూ గినియా అడవుల్లో సేవ చేయుచుండిన ఒక మిషనెరి ఎప్పుడు చూచినా యుద్ధాలు, పోరాటాలు చేయుచుండిన రెండు తెగల మధ్య సమాధానన్ని స్థాపించడానికి ఎలా ప్రయత్నించాడో అది వర్ణించింది. వారు పాటించుచుండిన ఒక ప్రాచీన అలవాటును ఆయన తెలుసుకున్నాడు, అది ఎంతో కాలంగా నిర్లక్ష్యంచేయబడింది, అది "పీస్ చైల్డ్" అని పిలువబడింది. విషయమేమంటే, ఒక తెగలోని కుటుంబము వారి పసిపాపను, వ్యతిరేకించుచుండు తెగలోని కుటుంబము ఆ పసిపాప గూర్చి తగు శ్రద్ధ

వహించడానికి అప్పగించెడివారు, అలాగే వ్యతిరేకించు చుండిన తెగలోని కుటుంబము వారు, ఇవతలి కుటుంబమునకు వారి పసిపాపను అప్పగించెడివారు. ఈ విధానం, పిల్లల ద్వారా ఒక ప్రక్క, రెండు తెగలవారిని కలిపికట్టినట్టుగా ఉండిన బంధమును నెలకొల్పుతూ, మరొక ప్రక్క ఇరు పక్షముల నడుమ ఉండాల్సిన సమాధానానికి హామీ ఇచ్చింది. ఈ సాంప్రదాయమును గూర్చి తెలిసికొని యేసు ఏంచేసాడో వర్ణించడానికి ఆ మిషనేరీ ఈ సాదృశ్యమును సద్వినియోగం చేసుకున్నాడు. దేవుని పీస్ చైల్డ్‌గా (సమాధానపరచు బిడ్డగా), మన పాపముల నిమిత్తం తనను తాను అర్పించుకొని, తద్వారా మనలను దేవునితో, మన పాపములు ఎదిరించుచుండిన వానితో కూడ సమాధనము గల సంబంధం లోనికి తెచ్చునట్లు యేసు ఈ లోకమునకు పంపబడ్డాడు (ఎఫెస్సీయులకు 2:14).

W. B. West, Jr., ఈ క్రింది దృష్టాంతమును పంచుకున్నాడు. ఏమంటే, ఒక తల్లి ఇటీవలనే తన బిడ్డను కోల్పోయిన మరొక తల్లిని ఆదరించడానికి వెళ్లింది. బిడ్డను పోగొట్టుకున్న తల్లి ఎంతగా బాధపడుచుండినదో ఆ తల్లి చక్కగా చెప్పింది, కాని అది ఆమెను ఎటువంటి ఆదరణనైనను కలిగించలేదు. ఇంతలో మరొక తల్లి వచ్చింది. ఆమె నేర్పులేని మాటలు చెప్పింది, అయితే, “అమ్మా నీ బాధ నాకు అర్థమవుతుందమ్మా ఎందుకంటే సమాధుల తోటలో ఒక చిన్న సమాధి, నేను కూడ, నా చిన్న బిడ్డలలో ఒకరిని అక్కడ పాతిపెట్టాను” అన్నది. “ఈ తల్లి ప్రదర్శించిన సానుభూతి ఎంతో గొప్ప ఆదరణను కలుగజేసిందని” brother West వ్యాఖ్యానించాడు.

మనలో మనము మరియు మన దేవునితోను కలిగియుండునట్లు యేసు మన కోసం మనశ్శాంతిని, సంతుష్టిని, మరియు సంతృప్తినిచ్చు సమాధానంతో కూడిన శక్తిని తెచ్చాడు. ఇంతకు మించిన శ్రేష్ఠమైన మరొక ఆశీర్వాదం గూర్చి మనం ఆలోచించలేము. “సార్థకంగా సాధింపబడునట్లు మరణ భయమును తీసివేస్తూనే, ఈ విషయాన్ని పదిలపరచునది – దేవుడు వానిని ఏ స్థలంలో ఉంచినా, సకల పరిస్థితులలో జీవించడానికి మానవుడు ఇష్టపడునట్లు చేయగల విషయం అదొక్కటే.”[56]

ప్రాపంచిక ప్రజలు చావు నుంచి తప్పించుకోడానికి దయనీయంగా పరుగెత్తడానికి ప్రయత్నిస్తుంటారు:

> దాని నుంచి తప్పుకోగలరేమో అని వారు దాని గూర్చి ఎన్నడును ఆలోచించరు; గనుక అది బలవంతంగా వారి మీదికి వచ్చినప్పుడు, అది వారిని భయంతో నింపేస్తుంది. ఈ ఆలోచనను పారదోలడానికి వారు ప్రయత్నిస్తారు. వారు ఇతర దేశాలకు పయనమై వెళ్లిపోతారు; వ్యాపారాలు మొదలుపెడతారు; చిల్లర విషయాల్లో తమ మనస్సులను నిమగ్నం చేసుకుంటారు; వారి భయాలను మత్తెక్కించు మందు గిన్నెలో ముంచేస్తారు: కాని వాస్తవికమైనది వచ్చినప్పుడు ఇదంతా చావును మరింత భయంకరమైన భీతిని కలిగించు విషయంగా మార్చుతుంది.[57]

“దుష్టులకు నెమ్మది యండదని యెహోవా సెలవిచ్చుచున్నాడు” అని యెషయా రచించాడు (యెషయా 48:22).

క్రైస్తవుడు మరణంలో గల ఆహ్లాదకరమైన విషయాన్ని చూడగలడు: “మానవ రీత్యా మనము మన శక్తి సామర్థ్యముల అంతిమ దశకు చేరుకున్నప్పుడు, అవి నైతికమైనవైనా లేదా శారీరకమైనవైనా, యిక మూలాధారములు ఏవియు లేనట్టుగా అగుపించిప్పుడు,

వారిని తన కడపటి మహిమలోనికి తెచ్చుటకు ఆయనే అర్హుడై యున్నాడనే వాగ్దానంతో క్రీస్తు తన "కుమారుల' యొద్దకు వచ్చును," మన సమకాలీనులు జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు మరణమునకు లోనగు పరిస్థితిని తట్టుకొనలేనప్పుడు, యేసు "మనము తీవ్రమైన శోధనల నెదుర్కొనుచుండు సమయంలో మనకు సహాయం చేయడానికి సమర్థుడై యున్నాడు ... మనము ఆత్మసంబంధంగా కుప్పకూలిపోకుండా మనలను కాపాడుటకును, ఆయన విమోచించిన పిల్లలముగా మనలను నిత్యుడైయున్న దేవుని సముఖమందు నిలువబెట్టుటకును ఆయన సమర్థుడై యున్నాడు."[58] దీనంతటిని చేయగల వానిని ఎరిగియుండుట మనము మరణ భయమును జయించగలుగుటకు మనకు సహాయకరంగా ఉంటుంది.

**"సహాయము చేయగలవాడై యున్నాడు" (2:18)**

"సహాయము" అనే మాట స్థానంలో, KJVలో "అవసరమైన సమయంలో సహాయం చేయుట" అని అర్థమిచ్చు మాట వాడబడింది. అది "బిడ్డ ఏడ్పు వినబడిన వెంటనే బిడ్డ యొద్దకు పరుగెత్తుట" అనే అర్థమీయగలదు.[59] ప్రేమగల తల్లి, తండ్రిగా, దేవుని పిల్లలకు సహాయం అవసరమైనపుడెల్లా, యేసు తన సహాయ కరమును అందిస్తాడు. ఈ సహాయం సరిగ్గా మనము అనుకున్నప్పుడు అందకపోవచ్చు, లేదా సహాయం అందాల్సిందే అని మనము అనుకున్నప్పుడు రాకపోవచ్చు, కాని సహాయం మాత్రం అందుతుంది – తరచుగా మనము ఊహించని విధాలుగా అందుతుంది. నేనీమధ్యనే మరొక పర్యాయం గమనించాను, ఇది ఎంతో విదితంగా ఉండిన ఉదాహరణం, వారి కవల పిల్లల్లో ఒక్కరు మూలుగుతున్న కూని రాగం వినబడితే చాలు, మా బిడ్డ వెంటనే వారి దగ్గరకు పరుగెత్తుకొని వెళ్తుంది. ఆమె తరచుగా వెళ్లుచుండినప్పుడు (ఇద్దరు చిన్న బిడ్డలను చూచుకొనడం కష్టంగా ఉండిన తరుణంలో ఆమె తన తల్లి సహాయం కొరకు), గతించిన సంవత్సరాల్లో నేను మా పిల్లల పట్ల చూపించిన విధంగానే, "ఆతురతతో కూడిన జాలిని" చూపించినట్లు నేను తెలుసుకున్నాను.

యేసు కూడా ఇలాగే చేస్తాడు. ఆయన మనకు తోడ్పడతాడు ఎందుకంటే సాతాను చేత, ఆయన సాతాను శోధనలకు లొంగిపోయి యుండినట్లయితే, ఆయన సిలువ మరణము నొందకుండా ఆయనను నిరోధించినవాని చేత, శోధింపబడటమంటే ఏమిటో ఆయనకు తెలియును (మత్తయి 4:8, 9). సాతాను వలె ఇదే విధమైన స్ఫూర్తిలో పడిపోయినందుకు ఆయన పేతురును గద్దించాడు (మత్తయి 16:21–23), శోధనలో ప్రవేశించకుండునట్లు వారు ప్రార్థించవలెనని ఆయన తన శిష్యులను విన్నవించాడు, ఎందుకనగా ఆయన శోధింపబడనై యుండెనని ఆయన ఎరిగియుండెను (లూకా 22:39–46). మనము అపవాది యొక్క మరులు గొలుపు ఆకర్షణల చేత జయింపబడి నాశనము కాకుండునట్లు మన కోసం ఆయన తండ్రిని వేడుకొనుచున్నాడు (లూకా 22:31, 32; హెబ్రీయులకు 7:25).

---

సూచనలు

[1]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 27. [2]Mari మరియు Nuzi నుంచి తీసికొనబడిన శాసన సంహితలు మూలపురుషుల కాలమునకు దగ్గరగా నున్న సమయానికి సంబంధించినవై

యుండి, పాత నిబంధన అలవాట్లను వెల్లడిపర్చుచున్నవి. [3]James Moffatt, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (New York: Charles Scribner's Sons, 1924; reprint, Edinburgh: T. & T. Clark, 1952), 18. [4]యేసు, ఫిలో, మరియు హెబ్రీయుల బోధలలో ఈ పద్ధతికి సంబంధించినవి అనేక ఉదాహరణములు ఇవ్వబడియున్నవి. Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 81. లో ఇవ్వబడియున్నవి. [5]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 76. [6]ఈ వరముల జాబితా కోసం, 1 కొరింథీయులకు 12:4–11, 28–30 చూడుము. [7]James D. Bales, *Studies in Hebrews* (Shreveport, La.: Lambert Book House, 1972), 29. [8]Philo *On the Unchangeableness of God* 74; *Concerning Noah's Work as a Planter* 90; *On Drunkenness* 61. [9]Bruce, 35. [10]Jimmy Allen, *Survey of Hebrews* (Searcy, Ark.: by the author, 1980), 37.

[11]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 99. [12]మూల పదము *episkeptomai* అయియున్నది, ఇది *episkopos* అనే నామవాచకమునకు సహజాత శబ్దమై యుండి, "పరిచర్య చేయు" లేదా "శ్రద్ధ వహించు" అనే అర్థమునిచ్చుచున్నది. [13]Milligan, 99. [14]Warren W. Wiersbe, *Be Confident: An Expository Study of the Epistle to the Hebrews* (Wheaton, Ill.: Victor Books, 1982), 28. [15]Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F. Bruce, H. L. Ellison, and G. C. D. Howley (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986), 1509. [16]Wiersbe, 28. [17]Hawthorne, 1509. [18]కేల్విన్‌వాదము ఐదు ప్రాథమిక సూత్రములను బోధిస్తుంది, తరచుగా ఇది "TULIP" అనే ప్రథమాక్షర నామముగా పిలువబడుచున్నది: T=Total Depravity (సంపూర్తి నైతిక పతనము), U=Unconditional Election (షరతులులేని ఏర్పాటు), L=Limited Atonement (పరిమితమైన ప్రాయశ్చిత్తము), I=Irresistible Grace (ప్రబలమైన కృప), మరియు P=Perseverance of the Saints (పరిశుద్ధుల పట్టుదల) అని అర్థమిచ్చుచున్నది. [19]Bruce, 43.[20]Wiersbe, 29.

[21]Bruce, 43. [22]Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (Moberly, Mo.: Scripture Exposition Books, 1992), 28, n. 53. [23]*Teleioō* అనే ఈ పదము యొక్క నానా రూపములు హెబ్రీ పత్రికలో పదునాలుగు పర్యాయములు ప్రయోగింపబడినవి. వెదకబడుచున్న లక్ష్యము, లేదా దృష్టిలో ఉన్న మున్ముందటి ప్రయోజనం సందర్భములో ఈ పదమును ప్రయోగించవచ్చు లేదా అది "సంపూర్తియైన," "పరిపక్వమైన," "పూర్తిగా ఎదిగిన/పండిన" అనే అర్థమునీయవచ్చు. అది ఎన్నడును పాపరహితమైన పరిపూర్ణతను సూచించదు. (Reese, 29, n. 54.) [24]"ప్రభువు యేసు క్రీస్తు అనుభవించిన శ్రమలు ఆయన యొక్క నైతిక పొరపాట్లను నయంచేసాయని దీని అర్థం కాదు. ఇది అసాధ్యమైనదై యుండింది, ఏలయనగా ఆయన పాపరహితుడై యుండెను" (Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960], 70). [25]అన్యమతారాధికుల దేవతలు "శాంతింపజేయబడవలసి" యుండింది, కాని మన దేవుడు శాంతింపజేయబడవలసిన అవసరత లేనివాడై యున్నాడు. ఆయన మానవులమైన మన యెడల కలిగియున్న ప్రేమనుబట్టి ఆయన మనలను కోపగించడు. దేవుడు పాత నిబంధన యుగంలో మన పాపములను "పట్టించుకొనకుండుటలో" ప్రదర్శించిన న్యాయము తగిన మూల్యము చెల్లింపబడుట ద్వారా సమర్థింపబడవలసి యుండినది. రోమీయులకు 3:23–26లో గల ప్రధానాంశముతో అన్యమతారాధికుల ప్రపంచంలోని ఏ విషయమైనను సాటిరాదు. [26]"తండ్రి," "కుటుంబము," లేదా "పశువులు" అనే పదం అనువాదకులు చేర్చినదై యున్నది, ఎందుకనగా మూల గ్రంథ పాఠంలో ఇటువంటి పదమేదియును లేదు. [27]Bruce, 45. [28]కీర్తనలు 22:18, ఆయన వస్త్రముల కొరకు చీట్లు వేసికొనబడిన సందర్భమును గూర్చిన ప్రవచనము, మత్తయి 27:35లో నెరవేరినట్లుగా పేర్కొనబడినది. [29]Hughes, 108. [30]1 పేతురు 2:8; 1 కొరింథీయులకు 1:18, 23 చూడుము.

[31]Hawthorne, 1510. [32]ఈ ఉల్లేఖనములకు రెండర్థాలు ఉండియుంటాయి, వాటిలో అనేకం మెస్సీయకు వర్తించునవై యుండును. ఉదాహరణ యెషయా 7:14 మరియు మత్తయి 1:22, 23లోని "ఇమ్మానుయేలు"ను చూడుము. యెషయా దినములలో జన్మించిన శిశువు "ఇమ్మానుయేలు" అని పిలువబడినను, ప్రవచనము యింకను దాని గొప్ప నెరవేర్పును మెస్సీయలో, ఈ నామము నిజముగా వర్ణించుచుండిన వానిలో, చూస్తుంది. (ఈ విషయం Bruce, 46–47; Reese, 31, n. 65లో చర్చింపబడింది.) [33]Bruce, 46. Bruce's reference is to C. H. Dodd, *According to the Scriptures:*

*The Sub-Structure of New Testament Theology* (New York: Charles Scribner's Sons, 1953), 126–38. [34]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 52. [35]Hawthorne, 1510. [36]Hughes, 114లో ఉల్లేఖింపబడింది. [37]Ibid., 115. [38]Albert Barnes, *Notes on the New Testament: Hebrews to Jude* (London: Blackie & Son, 1884–85; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1985), 72. [39]*Midrash Tanchuma*. *The Midrash* అనేది లేఖన భాగములకు సంబంధించిన యూదు రచనల కూర్పై యున్నది. గ్రంథ పాఠాల్లో దాచబడిన లోతైన అర్థాలను యూదు మత బోధకులకు సంబంధించిన వ్యాఖ్యానములు వెలికి తీయుచున్నవని స్వాధికారంతో చెప్పుకొనుచున్నవి. [40]ఈ వాంగ్మూలము Euripides చేత రచింపబడిన ఒక తెలియని నాటకం యొక్క ఒక విడిభాగంలో నుంచి తీసికొనబడింది.

[41]Hughes, 119. [42]Hugh Montefiore, *A Commentary on the Epistle to the Hebrews*, Harper's New Testament Commentaries (New York: Harper & Row, 1964), 66. [43]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 65. [44]Hughes, 122. [45]"ప్రాయశ్చిత్తము" అనే పదము వర్తమానకాలములో ఉన్నది, గనుక క్రైస్తవుని పాపమును యేసు కడుగుచుండునని అది సూచించుచున్నది. (1 యోహాను 1:7 చూడుము.) మనము ఏమరుపాటున చేయు పాపములను, నిశ్చయంగా మనము గుర్తించి మన:పూర్వకంగా ఒప్పుకొను పాపములను యేసు రక్తం కప్పుతుంది (1 యోహాను 1:8–10). [46]Dale Hulett, lecture presented at Michigan Christian College (now Rochester College), 12 March 1966. [47]Wiersbe, 31. [48]Lightfoot, 80. [49]Hughes, 111. [50]Draper, 60.

[51]యోబు సంగతిని ఆలోచించండి, నిర్బంధించుచుండిన దేవుని వాక్యం లేకుండినట్లయితే, ఆయన కూడ చచ్చిపోయి యుండెడివాడే (యోబు 1:6–12). [52]Wiersbe, 36. [53]Joseph Addison Alexander, "The Doomed Man," *Masterpieces of Religious Verse*, ed. James Dalton Morrison (New York: Harper & Brothers, 1948), 312. [54]Fred Guterl, "Now, That's a Bad Sunburn!" *Newsweek*, 17 June 2002, 48. [55]Don Richardson, *Peace Child* (Glendale, Calif.: Regal Books, 1974). [56]Barnes, 71. [57]Ibid., 72. [58]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 73. [59]Wiersbe, 31.